మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 48 వెల - రూ 5:00
Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## తెలంగాణకు బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు

**వైరల్‌గా మారిన సిఎం రేవంత్ ట్వీట్**

**హైదరాబాద్ మే1 (ప్రజా మంటలు):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రస్తుత పాలనపై బీజేపీ విమర్శలు పేలుతుండగా కేంద్రంలో బీజేపీ పాలనపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పి స్తోంది. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా బీజేపీని ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఓ ట్వీట్ వైరల్‌గా మారింది. తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చింది 'గాడిద గుడ్డు' తప్ప అంటూ సీఎం వ్యం గ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడింది బీజేపీనే అంటూ రేవంత్ విరుచుకు పడ్డారు. 'గాడిద గుడ్డు' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.. ఇటీవల కాంగ్రెస్ గాడిదగుడ్డు అంటూ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. ఈ క్రమంలో రేవంత్ ట్వీట్ఇలా సాగింది.తెలంగాణ అడిగింది? పాల మూరు- రంగారెడ్డికి జాతీయ హోదా. కానీ బీజేపీ ఇచ్చింది 'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బీజేపీ ఇచ్చింది.. 'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది.. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. బీజేపీ ఇచ్చింది'గాడిద గుడ్డు'. తెలంగాణ అడి గింది. కృష్ణా, గోదావరిలో వాటాల పంపకం.. బీ జేపీ ఇచ్చింది. 'గాడిదగుడ్డు'.తెలంగాణ అడిగింది. మేడారం జాతరకు జాతీయహోదా, కానీ బీజేపీ ఇచ్చింది'గాడిద గుడ్డు' తెలంగాణ అభివృద్ధికి బీజేపీ నే అడ్డు,పదేండ్లమోడీపాలనలో తెలంగాణకు ఇచ్చింది పెద్ద 'గాడిద గుడ్డు' అంటూ రేవంత్ ట్వీట్ చేశారు.

# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర

- రిజర్వేషన్ల రద్దుకూ కుట్రలు
- పూర్తి ఆధారాలు నా వద్ద ఉన్నాయి
- నా గడ్డమీదకు వచ్చి నన్నే బెదిరిస్తారా
- కెసిఆర్ బెదిరింపులకే లొంగలేదు
- గుజరాత్ వాళ్లకు లొంగుతానా
- జగిత్యాల జనజాతర సభలో మోడీపై రేవంత్ నిప్పులు




**జగిత్యాల,మే1 (ప్రజా మంటలు):** దేశంలో రాజ్యాంగాన్ని రద్దు చేసేందకు కుట్ర జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని సాయంత్రం 4 గంటలకు ప్రెస్ మీట్ పెట్టి చెబుతానని తెలిపారు. దేశంలో బీజేపీ రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. కులగణనకు మోదీ ఒప్పుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. దేశ సంపదను మోదీ, అదానీ, అంబానీలకు దోచి పెట్టారని ఆరోపించారు. కోరుట్లలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు కాంగ్రెస్ న్యాయం చేయాలని చూస్తుందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేందుకే బీజేపీ 400 వందల సీట్లు అంటుందని ఆరోపించారు. ప్రశ్నించినందుకు తనపై మోదీ అమిత్ షా కుట్ర చేశారని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ తనపై కేసు పెట్టిందని తెలిపారు. ఈడీ, సీబీఐతో పాటు ఢిల్లీ పోలీసులు తమని భయపెట్టాలని చూస్తున్నారని, గతంలో కేసీఆర్ నూ ఇలాగే భయపడితే జనం బుద్ది చెప్పారని అన్నారు. ఢిల్లీలో పోలీసులు, సీబీఐ ఉండొచ్చని తన దగ్గర 4 కోట్ల మంది ప్రజలు ఉన్నారని తెలిపారు. తనను అరెస్టు చేయడానికి మీకు పీఎం పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. మొదటిసారి సీఎం అయ్యాను పీఎంకు గౌరవం ఇస్తానని వెల్లడించారు. మెట్రో రైలు, మూసీ ప్రక్షాలనకు నిధులు ఇవ్వండని అడిగితే అణా పైసా ఇవ్వలేదని, హైదరాబాద్‌కు కృష్ణా జలాలు అదనంగా అడిగితే ఇయ్యలేదని విమర్శించారు. పార్లమెంట్ లో మోదీ తెలంగాణను అవమానించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజల అండతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు గతం కంటే భిన్నమన్నారు. ఇవి ఆషామాషీ ఎన్నికలు కావని అన్నారు. ప్రజలపై స్వారీ చేసేందుకు బిజెపి రెడీగా ఉందని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా, ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలవాలని భాజపా చూస్తోందని.. తద్వారా దేశాన్ని అమ్మేయాలని భావిస్తోందని వ్యాఖ్యానిం చారు. బలహీన వర్గాలకు దక్కాల్సిన అవకాశాలు, నిధులు రాలేదు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి. ఈ అంశంపై నేను ప్రశ్నించా. మోదీ, అమిత్‌షా నాపై పగబట్టి దిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. దిల్లీ పోలీసులతో భయపెట్టాలని చూస్తున్నారు. కేసులకు రేవంత్ భయపడడు. చర్లపల్లి జైలుకు కేసీఆర్ పంపితే తిరగబడి కొట్లాడాం. మీ దగ్గర సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు.. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలున్నారు. మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు. ఐదు రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్లయినా ఇవ్వలేదు. 20 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు చూశా. గుజరాత్ నుంచి వచ్చి తెలంగాణలో పెత్తనం చేద్దామనుకుంటున్నారు. తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య మిగతా 2లో..

# 400 సీట్లు అడుగుతున్నది.. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ల రద్దుకే..



- అందుకు పూర్తి ఆధారాలు నా వద్ద ఉన్నాయి
- వాజ్‌పేయి హయాంలోనే వెంకటాచలయ్య కమిషన్
- ఆర్ఎస్ఎస్ ఎజెండా బయటపెడుతున్నందుకే నాకు నోటీసులు
- నన్ను బెదిరించడానికే ఆగమేఘాల మీద కేసులు
- భారత్‌ను హిందూదేశంగా మార్చాలన్నదే వారి వ్యూహం
- మెజార్టీ తాతప్రయం అందులో భాగమే
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

2లో..

## కార్మిక స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోంది

**- 'మే డే' సందర్భంగా కార్మికులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు**



**హైదరాబాద్ మే1 (ప్రజా మంటలు):** ప్రజా పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.తెలంగాణ పునర్నిర్మాణానికి అలుపెరగకుండా శ్రమిస్తున్న కార్మికులందరికీ 'మే డే' సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం వారి అభ్యున్నతికి తప్పకుండా దోహదపడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు.అలాగే శ్రామికుల విజయ స్ఫూర్తిని చాటేరోజు 'మే డే' అని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. శ్రామిక జనుల విజయస్ఫూర్తిని చాటే 'మే డే' సందర్భంగా ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా తెలంగాణ కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల శ్రమ వల్లే సమస్త సంపదలు సమకూరుతాయని చెప్పారు. వారికి శుభం చేకూరాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.

## కేసీఆర్ ప్రచారంపై రెండు రోజుల నిషేధం

- అనుచిత విమర్శలపై కాంగ్రెస్ ఫిర్యాదు
- చర్యలు తీసుకున్న ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ మే1 (ప్రజా మంటలు):** పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. కెసిఆర్ ఎన్నికల ప్రచారంపై నిషేధం విధిస్తూ ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 48 గంటల పాటు ఆయన ప్రచారంపై నిషేధం విధించింది. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ విమర్శలపై కొందరు ఈసీని ఆశ్రయించగా.. ఎన్నికల సంఘం తీవ్ర నిర్ణయం తీసుకుంది. దీంతో అందిన ఫిర్యాదులను పరిశీలించిన ఇసి కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయన ప్రచారంపై నిషేధం విధించినట్లు ఈసీ పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత.. పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటాలని భావిస్తున్న గులాబీ దళపతి కేసీఆర్.. తన విమర్శలకు పదను పెట్టారు. ప్రత్యర్థులపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 5వ తేదీన సిరిసిల్లలో ప్రచారంలో పాల్గొన్న కేసీఆర్.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఆ పార్టీ నేతలనుద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు కేసీఆర్ ప్రసంగంపై మిగతా 2లో..

# బరిలో 525 మంది

- సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది
- ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ
- లోక్‌సభ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి
- ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడి



**హైదరాబాద్ మే1 (ప్రజా మంటలు):** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొదలయ్యిందని, ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ చేస్తున్నారని తెలిపారు. 285 మంది స్వతంత్రుల అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు. అభ్యర్థుల సంఖ్య దృష్ట్యా ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభం కానుందన్నారు. హైదరాబాద్ నగరంలో 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వికాస్‌రాజ్ చెప్పారు. అన్నిచోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను జిల్లాల్లో ప్రింట్ చేస్తున్నారని చెప్పారు. ఎన్నిక విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నెంబర్ 1950 ఏర్పాటు మిగతా 2లో..

## నాలుగు వారాల గడువు ఇవ్వండి

- ఎన్నికల తరవాత వివరణ ఇస్తాం
- ఢిల్లీ పోలీసుల నోటీసులపై కాంగ్రెస్ సమాధానం

2లో..


## కడియం శ్రీహరి, తెల్లం బాలరాజులకు హైకోర్టు నోటీసులు

**- తదుపరి విచారణ జూన్ 5కు వాయిదా**



**హైదరాబాద్ మే1 (ప్రజా మంటలు):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కె.పి. వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది నవంబర్ చివరిలో తెలంగాణ

## ప్రజా నాడి




## గాజాకు మద్దతుగా అమెరికాలో నిరసనలు ఉధృతం

**- కొలంబియా వర్సిటీలో నిరసనకారులు అందో**



**న్యూయార్క్ మే1 (ప్రజా మంటలు):** కొలంబియా విశ్వవిద్యాలయంలో నిరసనలు అదుపులోకి వచ్చాయి. గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంపై అమెరికా అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ పాలస్తీనా మద్దతుదారులు చేస్తున్న ఆందోళనలు తీవ్రరూపం దాల్చటంతో పోలీసులు రంగంలోకి దిగారు. 12 గంటలుగా హామిల్టన్ హాల్‌లో బైఠాయించిన నిరసనకారులను మంగళవారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం) అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు వర్సిటీ యాజమాన్యం నిరసనకారులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసింది. మరో మార్గంలో తమ ఆందోళనలను తెలియజేయాలని విజ్ఞప్తి చేసింది. పెడచెవిన పెట్టటంతో చేసేదిలేక పోలీసులను పిలిపించింది. చర్యలు తీసుకునేందుకు అనుమతించింది. దీంతో నిరసనలు, పోలీసుల అరెస్టులతో క్యాంపస్ కొద్దిసేపు ఉద్రిక్తంగా మారింది.కొన్ని రోజుల క్రితం కొలంబియా వర్సిటీలో ప్రారంభమైన ఈ నిరసనలు క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించిన సంగతి తెలిసిందే. వివిధ విశ్వవిద్యాలయాల్లోని పాలస్తీనా మద్దతుదారులు ఆందోళనలు దిగారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పోలీసులు అనేక మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు దాదాపు 1,000 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నట్లు సమాచారం.నిరసనల్లో భాగంగా కొంతమంది అకాడమిక్ బిల్డింగ్‌లను ఆక్రమించారు. దీన్ని శ్వేతసౌధం తీవ్రంగా తప్పుబట్టింది. ఇది శాంతియుత ప్రదర్శన కాదని తెలిపింది. ఇప్పటి వరకు నార్తర్న్ కాలిఫోర్నియా క్యాంపస్‌లో 1 మిలియన్ డాలర్ల నష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ ఆఫ్‌లైన్‌లోనే..

**- టీఎస్‌పీఎస్సీ ప్రకటన**

**హైదరాబాద్ మే1 (ప్రజా మంటలు):** గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఓఎంఆర్ విధానంలోనే పరీక్ష ఉంటుందని వెల్లడించింది. గ్రూప్-1కోసం దాదాపు నాలుగు లక్షల మందికిపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మార్చి 23 నుంచి 27 వరకు సవరణకు టీఎస్‌పీఎస్సీ అవకాశం కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గత నెల 19న నోటిఫికేషన్ విడుదలైంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 9న, మెయిన్స్ అక్టోబర్ 21నుంచి నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.



మొదటి పేజీ తరువాయి

# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర

ఈ ఎన్నికల్లో పోటీ జరుగుతోందని అన్నారు.. ప్రెస్ మీట్ పెట్టి భాజపా కుట్రలు బయటపెడతా. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తోందో వివరిస్తా. రాజ్యాంగం మార్పు అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలోనే చేర్చారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడిస్తా. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా? మోదీ భయపెడితే బెదరడానికి ఇక్కడెవరూ లేరు అని రేవంత్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు రెండు రోజుల క్రితం సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ చేశారు. మే 1వ తేదీన హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై రేవంత్‌రెడ్డి మరోసారి మోదీ ప్రభుత్వానికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పోలీసులతో తనను భయపెడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో కేసులు పెట్టినా తాను లొంగలేదని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లొంగబోనని స్పష్టం చేశారు. కేసీఆర్ జైలుకు పంపినా భయ పడలేదని అన్నారు. మోదీ కనుసన్నల్లో ఈడీ, సీబీఐ ఉండొచ్చని.. కానీ తనకు నాలుగు కోట్ల ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు. తమ ఐటీఐఆర్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రద్దు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ముక్తా భారత్ అంటే తెలంగాణను అవమానించడమేనని చెప్పారు. బీజేపీ బండారం త్వరలోనే బయట పెడుతానని హెచ్చరించారు. ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎంపిగా గెలిపించాలని కోరారు. జనజాతర సభలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 400 సీట్లు అడుగుతున్నది..

# రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ల రద్దుకే..



**హైదరాబాద్ మే1 (ప్రజా మంటలు):** దేశంలో రాజ్యాంగాన్ని రద్దు చేసేందకు కుట్ర జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. భాజపా కుట్రను తిప్పి కొట్టేందుకు కచ్చితంగా పోరాడుతానని తెలిపారు. తాము రిజర్వేషన్లు పెంచాలని భావిస్తుంటే.. భాజపా రిజర్వేషన్లు తొలగించాలని చూస్తోందని సిఎం ధ్వజమెత్తారు. ఈ ఎన్నికలు రాజ్యాంగాన్ని మార్చాలా? మార్చకూడదా? అనే అంశంపై మాత్రమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈసారి భాజపాకు వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడతాయి. రిజర్వేషన్లు పెంచాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండని పసిలుపునిచ్చారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగంపై సమీక్షించాలని 2000 సంవత్సరంలో వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు ఓ గెజిట్ ఇచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రపతి కే.ఆర్.నారాయణన్ ప్రసంగం ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. రాష్ట్రపతి ప్రసంగం సారాంశంలో రిజర్వేషన్ల రద్దు గురించి ఉంది. దీనిపై ఆధారాలతో సహా నేను వాదిస్తున్నానని వెల్లడించారు. మూడింట రెండొంతులు మెజారిటీ వస్తే రిజర్వేషన్లు రద్దు చేయాలనుకుం టున్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్‌ను వేశారు. 2002లో వెంకటాచలయ్య కమిషన్ స్పష్టమైన నివేదిక ఇచ్చింది. రాజ్యాంగాన్ని ఎలా సవరించాలో వెంకటాచలయ్య కమిషన్ నివేదిక ఇచ్చింది. అప్పుడు ఇచ్చిన నివేదిక ఇప్పుడు అందుబాటులో లేదు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో రాజ్యాంగాన్ని మార్చే అవకాశం బీజేపీకి లేకుండా పోయిందని అన్నారు. క్రమంగా ఒక్కో రాష్ట్రంలో బీజేపీ బలవంతంగా అధికారంలోకి వచ్చిందని.. ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే వాటిని పడగొట్టి దాదాపు 8 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. నా వాదనలపై సరైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మోదీ, అమిత్ షాకు ఉందన్నారు. అందుకే భాజపా ఎన్నికల్లో గెలవడానికి ఈడీ, సీబీఐ, దిల్లీ పోలీసులను వాడుకుంటోందని దుయ్యబట్టారు. కుల ఆధారిత రిజర్వేషన్లు సరికాదని 2015లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త ఎన్‌జీ వైద్య పత్రికల్లో వ్యాసాలు రాశారు. ఆయన రాసినట్టే 2025 నాటికి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా ప్రయత్నిస్తోంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలను సవరించాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. రిజర్వేషన్ల రద్దు కోసమే భాజపా 400 సీట్లు కావాలని చూస్తోంది. దేశాన్ని హిందూదేశంగా ప్రకటించాలనేది ఆర్ఎస్ఎస్ మౌలిక సిద్ధాంతం. ఎస్సీలకు సమానత్వం, హక్కులు లేని హిందూ రాష్ట్రం కావాలని ఆర్ఎస్ఎస్ రెండో సర్‌సంఘ్ చాలక్ గోల్వాల్కర్ రాశారు. దురదృష్టవశాత్తూ దళితులకు కూడా సమాన హక్కులు ఇచ్చారని రాశారు. పదేళ్ల తర్వాత రిజర్వేషన్లు 2015లో తొలగించా లని సూచించారు. ఆయన చెప్పిన గడువు దగ్గరికి వచ్చింది కాబట్టి ఇప్పుడు రద్దుకు యత్నిస్తున్నారు. గత లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ కూడా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడారని సిఎం రేవంత్ గుర్తు చేశారు. మండల్ కమిషన్ బీసీలకు 27శాతం రిజర్వేషన్లకు సిఫారసు చేసినప్పుడు భాజపా నిరసన ఉద్యమం చేసింది. బీసీ రిజర్వేషన్లు సమ్మతమేనని 9 మంది సభ్యుల సుప్రీం ధర్మాసనం తీర్పు చెప్పిందని గుర్తు చేశారు. 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ రాబోయే వందేళ్లలో చేయాల్సిన లక్ష్యాల కోసం పని చేస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. దేశాన్ని హిందూ దేశంగా ప్రకటించాలని, రిజర్వేషన్లు తొలగించాలని ప్రాధాన్యంగా పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిబుల్ తలాక్, పౌర సవరణ చట్టం, యూనిఫాం సివిల్ కోడ్ అన్నీ ఆర్ఎస్ఎస్ విధానాలు అని రేవంత్ రెడ్డి అన్నారు. 17వ లోక్ సభలో ఇవన్నీ మోదీ సాధించారని.. రాబోయే 18వ లోక్ సభలో రిజర్వేషన్లను రద్దు చేయడానికి ప్రణాళికాబద్ధంగా ప్లాన్ వేస్తున్నారని ఆరోపించారు. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా మాట్లాడినట్లుగా ఓ వీడియో వివాదాస్పదం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీకి మూడింట రెండింతులు మెజారిటీ వస్తే దేశంలో రిజర్వేషన్లను రద్దు చేయాలనుకుంటున్నారని ఆరోపించారు. తన వాదనలపై సరైన వివరణ ఇచ్చు కోవాల్సిన బాధ్యత మోదీ, అమిత్ షాకు ఉందని డిమాండ్ చేశారు. ఎవరో సోషల్ మీడియాలో అమిత్ షా వీడియో వైరల్ అయితే.. తనను ఆ నేరం ఎందుకు నెడుతున్నారని ప్రశ్నించారు. నన్ను ఎందుకు బాధ్యుడ్ని చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని హోం మంత్రిత్వ శాఖ సీరియస్ అయి.. నా మీద సీరియస్ అయింది. ఆగమేఘాల మీద దేశ భద్రతకు ఏదో ముప్పు వచ్చినట్లుగా నాకు నోటీసులు ఇచ్చింది. నాన్ బెయిలబుల్ కేసులు పెట్టింది. నన్ను విచారణకు రావాలని బలవంతం చేస్తున్నారు. ఢిల్లీ పోలీసులు కేంద్ర హోంశాఖ పరిధిలో పని చేస్తుంటారు కాబట్టి, వారినే నన్ను వేధించడానికి ఎంచుకున్నారు. రాష్ట్రాల పరిధిలోని పోలీసులు ఆ రాష్ట్ర ప్రభుత్వం కింద పని చేస్తుంటారు. వాళ్ల ముందు లొంగిపోతానని ఈ దిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావట్లేదు. మోదీ, అమిత్ షా నన్ను బెదిరించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## కేసీఆర్ ప్రచారంపై రెండు రోజుల నిషేధం

ఈసీకి ఫిర్యాదు చేశారు. ఈ ప్రసంగానికి సంబంధించిన వీడియో, ఆడియో క్లిప్‌లను ఈసీకి అందజేశారు. ఆధారాలన్నింటినీ పరిశీలించిన ఎన్నికల కమిషన్.. కేసీఆర్ ప్రచార కార్యక్రమాలకు బ్యాన్ విధించింది. 48 గంటల పాటు ప్రచారం చేయడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేసింది. బుధవారం రాత్రి 8.00 గంటల నుంచి 48 గంటల పాటు కేసీఆర్ ప్రచార కార్యక్రమాలపై నిషేధం విధించినట్లు ఇసి పేర్కొంది.

## బరిలో 525 మంది

చేశారని.. దీని ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. 15 వేల మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు.

**తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు**

**ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్**

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో పోలింగ్ సమయాన్ని పెంచుతూ ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో నాలుగో దశలో ఎన్నికలు మే 13న జరుగనున్న విషయం తెలిసిందే. ఆ రోజున ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వడగాలులు, ఎండల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు పోలింగ్ సమయాన్ని ఈసీ పెంచింది.

## తగ్గిన వంటగ్యాస్ వాణిజ్య సిలిండర్ ధర

**దిల్లీ (ప్రజా మంటలు):** హోటళ్లు, ఇతర వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్ ధర తగ్గింది. 19 కిలోగ్రాముల సిలిండరుపై చమురు విక్రయ సంస్థలు రూ.19 తగ్గించాయి.దిల్లీలో ధర రూ.1,764.50 నుంచి రూ.1,745.50కు చేరింది. హైదరాబాద్‌లో ఈ ధర రూ.1,994.50గా ఉంది. గృహ వినియోగ సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. 14.2 కిలోల సిలిండర్ ధర హైదరాబాద్‌లో రూ.855 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలను సైతం సవరించలేదు.గత నెలలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వాణిజ్య సిలిండర్ ధరను రూ.30.50 తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు మార్చిలో రూ.25.50, ఫిబ్రవరిలో రూ.14 పెంచాయి. అంతర్జాతీయ మార్కెట్లోని కదలికలకు అనుగుణంగా దేశీయంగానూ కంపెనీలు ప్రతినెలా ధరలను సవరిస్తుంటాయి.

## కడియం శ్రీహరి, తెల్లం బాలరాజులకు హైకోర్టు నోటీసులు

అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. దాంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కానీ తాను బీఆర్ఎస్ తరఫున ఎన్నికల బరిలో నిలబడడం లేదంటూ.. అందుకు కారణాలు వివరిస్తూ.. కేసీఆర్‌కు ఆమె లేఖ రాసింది. అనంతరం కడియం శ్రీహరితోపాటు ఆయన కుమార్తె కావ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి.. రేవంత్ రెడ్డి సమక్షంలో మూడు రంగుల కండువా కప్పుకున్నారు. ఇక వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. మరోవైపు భద్రాచలం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావు సైతం ఆ పార్టీ రాజీనామా చేసి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేపథ్యంలో ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా గెలిచి.. మరో పార్టీలోకి వెళ్లడంతో.. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర విభజన వేళ... అంటే 2014 ఎన్నికల్లో నాటి టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో కేసీఆర్ అధికారాన్ని చేపట్టారు. ఆ క్రమంలో ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలు పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను సైతం తన కారు పార్టీలోకి తీసుకోవడం గమనార్హం.

# నాలుగు వారాల గడువు ఇవ్వండి

**- ఎన్నికల తరవాత వివరణ ఇస్తాం - ఢిల్లీ పోలీసుల నోటీసులపై కాంగ్రెస్ సమాధానం**

**హైదరాబాద్ మే1 (ప్రజా మంటలు):** ఢిల్లీ పోలీసుల నోటీసులపై పీసీసీ లీగల్ సెల్ నేతలు సమాధానం ఇచ్చారు. సీఎంకు ఇచ్చిన నోటుసులపై కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు నాలుగువారాల గడువును కోరారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి మన్నె సతీష్‌తోపాటు నవీన్, శివకుమార్, అస్మా తస్లీమ్‌లకు కూడా రెండు వారాల గడువు కోరారు. సాంకేతికపరమైన అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసుకునేందుకు ఈ రెండు వారాలు గడువు కోరినట్లు తెలుస్తోంది. అలాగే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా లోక సభ ఎన్నికలు జరుగుతు న్నాయి. ఈ తరుణంలో పీసీసీ అధ్యక్షుడు, సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా కొనసాగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో చాలా బిజీగా ఉండడంతో ఇవాళ విచారణకు రాలేమని పీసీసీ లీగల్ సెల్ వివరణ ఇచ్చింది. సీఎంకు ఇచ్చిన నోటుసులపై హాజరయ్యేందుకు నాలుగువారాల గడువును కోరినట్లు సీఎం రేవంత్ తరఫు న్యాయవాది సౌమ్య గుప్తా తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ ప్రస్తుతం ఐఎఫ్ఎస్ఓ ఢిల్లీ పోలీసుల ముందు హాజర్యయ్యేందుకు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. దీనికి కారణం అన్ని రాష్ట్రాల్లోసీఎం రేవంత్ స్టార్ క్యాంపెయినర్‌గా ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ సోషల్ మీడియా పోస్టు కేసులో న్యాయపరంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అందుకే తగిన గడువు కోరినట్లు తెలుస్తోంది. ఇక రేవంత్‌కు నోటీసులు ఇవ్వడానికి ప్రధాన కారణం అమిత్ షా చేసిన ఎన్నికల ప్రచారంలోని వీడియోగా చెబుతున్నారు పోలీసులు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లన్నీ తొలగిస్తామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నట్లుగా ఒక వీడియో తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం కలకలం రేపింది. తెలంగాణలోని సిద్దిపేటలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ రంగంలోకి దిగింది. ఈ ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై స్పందించిన పోలీసులు సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులను విచారించాలని నిర్ణయించింది.



# సిర్పూర్‌కర్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే

**- దిశ ఎన్‌కౌంటర్‌లో కీలక పరిణామం**

**హైదరాబాద్ (ప్రజా మంటలు):** 'దిశ' ఎన్‌కౌంటర్ కేసులో సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై పలువురు అధికారులు హైకోర్టు సింగిల్ బెంచ్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ వాదనల అనంతరం సిర్పూర్ కర్ కమిషన్ నివేదికపై విజయసేన్ రెడ్డి బెంజ్ స్టే ఇచ్చింది. 10 మంది పోలీసు అధికారులు ఈ ఎన్‌కౌంటర్ ఘటనలో పాల్గొన్నారని, వీరందరిపై హత్యానేరం కింద కేసు నమోదు చేసి విచారణ జరపాలని గతంలో కమిషన్ తెలిపింది. పోలీస్ అధికారులు సురేందర్, నరసింహా రెడ్డి, షేక్ లాల్ మదార్, సిరాజుద్దీన్, రవి, వెంకటేశ్వర్లు, అరవింద్ గౌడ్, జానకీ రామ్, బాలు రాథోడ్, శ్రీకాంత్ ఆ జాబితాలో ఉన్నారు. వీరిపై ఐపీసీ 302, సెక్షన్ 201 ప్రకారం కేసు నమోదు చేసి విచారణ జరపాలని కమిషన్ తెలిపింది. ఈ నివేదికపై అప్పటి షాద్‌నగర్ సీఐ శ్రీధర్‌తో పాటు తహసీల్దార్లు కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్‌కౌంటర్ తర్వాత జరగాల్సిన ప్రొసిజర్స్‌లో లోపాలు ఉన్నాయన్న కమిషన్..'దిశ' నిందితులను ఉద్దేశపూర్వకంగానే కాల్పులు జరిపారని రిపోర్టు ఇచ్చింది. ఎన్‌కౌంటర్ వాడిన పిస్తోళ్ల వివరాలు కూడా సరిగ్గా లేవని నివేదికలో పేర్కొన్న కమిషన్.. అప్పటి ఎన్‌కౌంటర్‌ను పూర్తిగా తప్పుబట్టింది. కమిషన్ రిపోర్ట్‌పై బుధవారం హైకోర్టు స్టే ఇచ్చింది. దిశా నిందితుల ఎన్ కౌంటర్ కేసులో పోలీసు అధికారులకు ఊరట లభించింది. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక ఆధారంగా ఈ కేసులో అధికారులపై చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు స్టే విధించింది.. దిశ ఎన్ కౌంటర్ కేసులో పోలీసులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిర్పూర్కర్ కమిషన్ సూచించిన సంగతి తెలిసిందే. ఈ కమిషన్ రిపోర్టుపై ఏడుగురు పోలీసులు, షాద్ నగర్ తహసిల్దార్ హైకోర్టును ఆశ్రయించారు. సిర్పూర్కర్ కమిషన్ నివేదిక సరిగ్గా లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇవాళ విచారించిన హైకోర్టు.. కమిషన్ నివేదిక సరిగా లేదని స్టే విధించింది. షాద్ నగర్ తహసీల్దార్ ను అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది.

# రష్యా ధ్వంసరచన

**- పుతిన్ సేనల దాడిలో దెబ్బతింటున్న ఉక్రెయిన్ సుందరభవనాలు**

**- తాజా దాడుల్లో 'హ్యారీపోటర్ కోట' ధ్వంసం**



**కీవ్ (ప్రజా మంటలు):** ఉక్రెయిన్‌లోని అత్యంత సుందర భవనాల్లో ఒక దానిని రష్యా తన క్షిపణి దాడిలో ధ్వంసం చేసింది. నల్ల సముద్ర తీరంలోని ఒడెస్సా నగరంలో హ్యారీపోటర్ కోటగా ప్రసిద్ధి చెందిన ఓ విద్యా సంస్థ భవనంపై క్షిపణితో దాడి చేసింది.ఇందుకోసం ఇసికందర్ క్షిపణిపై క్లస్టర్ వార్‌హెడ్‌ను అమర్చి మాస్కో ప్రయోగించినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ఐదుగురు చనిపోగా.. మరో 30 మంది గాయపడినట్లు ఉక్రెయిన్ అధికారులు ప్రకటించారు. ఈ క్షిపణి పడిన చోటు నుంచి 1.5 కిలోమీటర్ల వరకు శకలాలు పడినట్టు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. 20 భవనాల వరకు దెబ్బతిన్నాయి. ఈ దాడికి సంబంధించిన చిత్రాలను ఉక్రెయిన్ ప్రాసిక్యూటర్ జనరల్ విడుదల చేశారు. దీనిలో ఓ సుందర భవనం అగ్నికీలల్లో దహనమవుతున్న దృశ్యాలున్నాయి.మరోవైపు క్రిమియాలోని తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ కొన్ని క్షిపణులు, డ్రోన్లను గాల్లోనే ధ్వంసం చేసిందని రష్యా పేర్కొంది. ఈ దాడిలో అమెరికా సరఫరా చేసిన ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టమ్‌కు చెందిన ఆయుధాలున్నట్లు వెల్లడించింది. వీటితోపాటు 10 డ్రోన్లు కూడా ఉన్నాయన్నారు.మరోవైపు ఖర్కీవ్ నగరంలోని ఓ రైల్వే లైన్‌పై రష్యా గైడెడ్ బాంబ్‌తో దాడి చేసింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. ఇది ఉక్రెయిన్‌లో రెండో అతిపెద్ద నగరం.ఇక రష్యా ఆక్రమిత దొనెట్స్క్ నుంచి తప్పించుకొని 97 ఏళ్ల వృద్ధురాలు తమ ప్రాంతానికి వచ్చిందని ఉక్రెయిన్ సైన్యం చెప్పింది. ఆమెపేరు స్టెపనోవాగా వెల్లడించింది. ఫిరంగి గుళ్ల దాడిని తప్పించుకొంటూ దాదాపు 10 కిలోమీటర్ల మేర కాలినడకన ఆమె ప్రయాణించినట్లు పేర్కొంది.

# రిజర్వేషన్లను రద్దు అబద్ధం

**- విపక్షాలు విషప్రచారం నమ్మకండి - అమిత్ షా**



**చండీగఢ (ప్రజా మంటలు):** కేంద్రంలో మరోసారి భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని కాంగ్రెస్ ఆరోపించడంపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. తమ పార్టీకి రిజర్వేషన్లను రద్దు చేసే ఉద్దేశం లేదని స్పష్టంచేశారు. హస్తం పార్టీ పన్నుతున్న కుట్రలను ముందుకుసాగనివ్వమని దుయ్యబట్టారు. ఎన్నికల నేపథ్యంలో చండీగఢ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన ప్రచారంలో పాల్గొన్న అమిత్ షా కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు."అసత్యాన్ని బిగ్గరగా పునరావృతం చేస్తూ ప్రజలను నమ్మించడమే కాంగ్రెస్ ఫార్ములా. మరోసారి మోదీ గెలిస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారని అబద్ధాలు చెబుతున్నారు. నా ఫేక్ వీడియోను సర్క్యులేట్ చేశారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీ సర్కార్ ఏనాడు రిజర్వేషన్ల తొలగింపు గురించి ప్రస్తావించలేదు. రిజర్వేషన్లను రద్దు చేయం.. చేయనివ్వం" అని అమిత్ షా పేర్కొన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి చవిచూస్తుందని.. ఆ తర్వాత ఆ నిందను పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై వేస్తుందని షా ఆరోపించారు. ఓడిపోయే కుటుంబం కోసం అసత్యాలను ప్రచారం చేయొద్దంటూ ఆయనకు సూచించారు. "ప్రధాని మోదీ మెజారిటీని ఉపయోగించి ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ రద్దు, బాల రాముడి మందిరం, సీఏఏ అమలుచేశారు. ఐదేళ్లలో ఝార్ఖండ్, బిహార్, తెలంగాణ, ఏపీ, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో నక్సలిజాన్ని నిర్మూలించారు. మరోసారి మోదీ ప్రధాని అయితే.. రెండేళ్లలోనే చత్తీస్‌గఢ్‌లో నక్సలిజం నామరూపాలు లేకుండాపోతుంది. ఇది మోదీ గ్యారంటీ" అని వ్యాఖ్యానించారు.

## 13న మోదీ నామినేషన్..!

**న్యూఢిల్లీ (ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి భాజపా తరఫున వరుసగా మూడోసారి పోటీ చేస్తున్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇందుకోసం ఆయన నామినేషన్ దాఖలు చేసేందుకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. మే 13న ఆయన నామినేషన్ పత్రాలు సమర్పించనున్నట్లు యూపీ భాజపా వర్గాలు వెల్లడించాయి. ర్యాలీకి ముందు ఆయన కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని దర్శించుకోనున్నట్లు సమాచారం. అనంతరం వారణాసిలో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. మోదీ నామినేషన్ కోసం ఇప్పటికే పార్టీ రాష్ట్ర యూనిట్ ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. వారణాసి నియోజకవర్గానికి చివరివిడతలో భాగంగా జూన్ 1న పోలింగ్ జరగనుంది. మే 7న నోటిఫికేషన్ వెలువడనుంది. ఈనెల 14వ తేదీ వరకు నామినేషన్లు సమర్పించేందుకు గడువు ఉంది. దీనికి ఒకరోజు ముందు మోదీ తన నామినేషన్ పత్రాలను సమర్పించనున్నట్లు భాజపా వర్గాలు తెలిపాయి.ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే. మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని మోదీ తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ 3.5 లక్షల ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా.. అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి.

## కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రకరణ్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రజా మంటలు):** లోక్ సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే చాలా మంది కీలక నేతలు ఆపార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. లేటెస్ట్ గా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బుధవారం ఆయన బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్మల్ నుంచి పోటీ చేసిన ఆయన.. బీజేపీ అభ్యర్థి మహేశ్వర్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అప్పటి నుంచి ఆయన కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం జరిగింది. దీంతో ఇవాళ బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రిజైన చేసిన ఇంద్రకరణ్ రెడ్డి..తన రాజీనామా లేఖను కేసీఆర్ కు పంపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే బీఆర్ఎస్ కు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్ , కడియం శ్రీహరి, తెల్లం వెంకట్ రావు కాంగ్రెస్ లో చేరారు. అలాగే ఆదిలాబాద్‌కు చెందిన మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలాచారి కూడా కాంగ్రెస్‌లో చేరారు.

# కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయగలరా

## సిఎం రేవంత్‌వి వ్యర్థ ప్రయత్నాలు

## తెలంగాణ భవన్ మేడు వేడుకల్లో కెటిఆర్



హైదరాబాద్,మే 1(ప్రజా మంటలు): తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెమటబొట్టే చరిత్రకు ఆధారం అని అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. శ్రామికులే చరిత్ర నిర్మాతలు.. కార్మికులే సంపద సృష్టికర్తలు.. శ్రమైన జీవన సౌందర్యానికి సమానమైనది ఏది లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ఎనలేనిది. సకల జనుల సమ్మెలో సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ చేయడంతో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. వారు తమ సత్తా చాటారు. ఆ తర్వాత ఆర్టీసీ కార్మికులు నిరవధికంగా అండగా నిలిచారు. పబ్లిక్ సెక్టార్‌లో పని చేసే కార్మికులు కూడా తమ విధులను బహిష్కరించి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు అని కేటీఆర్ గుర్తు చేశారు. అనేక పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణలో అద్భుతాలు జరిగాయి. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు. చిన్నచితకా పని చేయలేదు. కాళేశ్వరం నిర్మించాం. కాళేశ్వరం నిర్మాణంలో వేలాది మంది కార్మికుల శ్రమ ఉంది. తాజ్‌మహల్‌ను తలదన్నేలా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నిర్మించాం. అందులోనూ మన కార్మికుల శ్రమ ఉంది. అద్భుతమైన యాదాద్రి నిర్మాణంలో వందలాది కార్మికుల శ్రమ ఇమిడి ఉంది. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే కాళేశ్వరం కూల్చేయాలి. యాదాద్రి ఆలయం, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి వాటిని కూల్చేయాలని కేటీఆర్ తెలిపారు. వీటన్నింటికి మించి తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలి. ఎందుకంటే తెలంగాణ అంటేనే గుర్తొచ్చేది కేసీఆర్. ఇక ఈయన మళ్లా తన పాత బాస్‌తో మాట్లాడుకుని అటుఇటు చేసి కలుపుకుంటే తప్ప కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసే సత్తా రేవంత్ రెడ్డికి కానీ ఆయన ప్రభుత్వానికి గానీ లేదు. ఆ విషయంలో మనకు రెండో అభిప్రాయం అవసరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

**పాలమూరు నుంచి మన్నెను గెలిపించాలి**

**బిఆర్ఎస వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు**

సమైక్య పాలనలో కరువు కాటకాలకు.. వలసలకు పేరొందిన ఉమ్మడి పాలమూరు జిల్లా.. కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా మారింది. బీఆర్ఎస్ పాలనలో సాగునీరు అందటంతో.. పడావుబడ్డ పాలమూరు నేల.. పసిడి పంటలతో సస్యశ్యామలమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీల అసమర్థత వల్ల వెనుకపడేయబడ్డ పాలమూరు ప్రాంతం.. కేసీఆర్ పరిపాలనలో సుభిక్షంగా మారింది. మహబూబ్‌నగర్ ప్రాంత అభివృద్ధికి దోహదపడ్డ గులాబీ జెండా.. ఈ గడ్డపై మరోసారి ఎగరాల్సిన సమయం వచ్చింది. మన బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి, పాలమూరు ముద్దుబిడ్డ మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీగా నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. రైల్వే స్టేషన్ల సుందరీకరణ, కొత్త రైల్వే లైన్లు, రైల్వే బ్రిడ్జీల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తన హయంలో సాధించారు. లోక్‌సభలో సుమారు రెండు వందల చర్చల్లో పాల్గొని.. మూడు వందలకు పైగా ప్రశ్నలు సంధించారు. ఎంఎస్ఎన్ ఫౌండేషన్ ద్వారా కరోనా కష్టకాలంలో, ఇతర సమయాల్లో నిరుపేదలకు అండగా నిలిచారు. మన్నె శ్రీనివాస్ రెడ్డి గళం.. మహబూబ్‌నగర్‌కి బలం అని కేటీఆర్ పేర్కొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన 7వ డివిజన్ కార్పొరేటర్

కరీంనగర్ మే 01 (ప్రజామంటలు): కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల పద్మ మరియు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఆకుల ప్రకాష్ నేడు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారితో పాటు బి.ఆర్.ఎస్. నాయకులు పెందోట నరసింహచారీ, ఆకుల ఉదయ్, వాసాల హరీశ్, ఏధులపురం శంకరా చారీ, సూఫీయాన్, పసుపులేటి అనూష, కాసరపు కిరణ్, గండి గణేష్ తదితరులున్నారు.

## ఉన్నత విద్యనభ్యసించే అన్ని వర్గాల పేద స్టూడెంట్స్కు ఫీజు రాయితీలు

### కంచి సరస్వతీ మహావిద్యాలయం వీసీ ప్రకటన



సికింద్రాబాద్ మే 01 (ప్రజామంటలు): ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ కోర్సులను చదివే ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఫీజుల్లో ప్రత్యేక రాయితీ ని ఇవ్వనున్నట్లు శ్రీకంచి చంద్రశేఖర సరస్వతీ మహా విద్యాలయం వైస్ ఛాన్సలర్ గుళ్ళపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పద్మారావు నగర్ లోని స్కందగిరి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ కళ్యాణ మండపంలో బ్రాహ్మణ ఆఫీషియల్ , ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.... నాణ్యమైన విద్యను అన్ని వర్గాల వారికి అందించాలన్న ప్రధాన ధ్యేయంగా ఫీజు రాయితీలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలో 90 శాతం క్యాంపస్ ఎంపికలు ఉంటాయన్నారు. యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ కె.వెంకట్రామన్, అధ్యక్షులు నీలకంఠం, ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్, రఘురాం శర్మ, కామరాజ్ నరేంద్ర, ప్రణీత్, ప్రసాద్, యమున పాఠక్, ప్రొఫెసర్ మధుసూదన్ రావు, రవికుమార్ పాల్గొన్నారు.

## గొల్లపెల్లి మండల కేంద్రంలో "మే డే" వేడుకలు



గొల్లపల్లి మే 01 (ప్రజామంటలు): గొల్లపెల్లి మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షుడు జంగిలి ఎల్లయ్య ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గొల్లపెల్లి అంబేద్కర్ చౌరస్తా నుండి గ్రామ పంచాయతీ వరకు ర్యాలీగా వెళ్లి జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల అనుబంధ సంస్థలు హమాలి సంఘము ఆటో కార్మికులు విజయోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జంగిలి ఎల్లయ్య, హమాలి సంఘం అధ్యక్షులు, ఆటో ట్రాలీ అధ్యక్షులు, గ్రామపంచాయతీ సిబ్బంది తడగొండ సురేష్, చెవుల మద్ది రాజయ్య, చీపెల్లి రాజయ్య, మధు, సామల వీరస్వామి, మహేష్, సాయి, వివిధ కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# మోసాలు చేయడమే చంద్రబాబు నైజం

### బాబుకు ఓటేస్తే పథకాలకు మంగళం పాడినట్లే

### ఈ ఓటు మీ తలరాతు మార్చేదని సూచన

### బొబ్బిలిలో బెల్లానకు మద్దతుగా జగన్ రోడ్ షో



విజయనగరం, మే1(ప్రజా మంటలు): కుర్చీలు లాక్కోవడం, వెన్నుపోటు పొడవడం, మోసం చేయడం, మనషుల్ని చంపేయడం.. ఇదే చంద్రబాబు రాజకీయమని, అలాంటి చంద్రబాబుకి ఓటేయమని అడిగే అర్హత ఎక్కడ ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. బుధవారం ఉదయం బొబ్బిలి మెయిన్ రోడ్ సెంటర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని సీఎం జగన్ ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటేస్తే పథకాల కొనసాగింపు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాల ముగింపు. మళ్లీ మోసపోవడం ఖాయం. ఈ ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకు నేందుకు వేసే ఓటు కాదు.. ఈ ఓటుతో మీ తలరాతలు మారుతాయి. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించేవే ఈ ఎన్నికలు. పథకాల కొనసాగింపును నిర్ణయించేవి ఈ ఎన్నికలు.. చంద్రబాబు మాటలు ఆయన దిగజారుడుతనాన్ని తెలియజేస్తున్నాయి. అయ్యా చంద్రబాబూ.. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్సార్, ఆ మహానేతకు వచ్చిన ప్రజాదరణను ఓర్వలేక అసెంబ్లీ సాక్షిగా 'నువ్వు ఆ గాలిలోనే కలిసిపోతావ్' అని అన్నమాటల్నినేను మరిచిపోలేను. నాడు నా తండ్రిని, నేడు నన్నూ.. ఈ ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనలేక నువ్వు మాట్లాడే మాటలు.. నీ నేర ప్రవృత్తికి అద్దం పడుతున్నాయి. బాబు మెంటల్ హెల్త్ ఏ స్థాయిలో ఉందో ప్రజలంతా అర్థం చేసుకోవాలి. కానీ, చంద్రబాబు అనుకుంటే జగన్ చనిపోడు.. జగన్‌ను ప్రజలే రక్షించుకుంటారు. అవ్వాతాలు, అక్కాచెల్లెమ్మల ప్రార్థనలు, దీవెనలే నాకు శ్రీరామరక్ష.వలంటీర్ల ద్వారా మళ్లీ సంక్షేమం కొనసాగాలన్నా, వైద్యం ఆరోగ్య సేవలు.. రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలన్నా.. ఫ్యాన్ గుర్తును రెండుసార్లు నొక్కాలి. 175కి 175 ఎమ్మెల్యే స్థానాలు, 25 ఎంపీ స్థానాలు వైఎస్సార్‌సీపీకే రావాలి. దేశంలో ఎన్నడూ జరగని విధంగా, రాష్ట్రంలో మునుపెన్నడూ చూడని రీతిలో 175 ఎమ్మెల్యే, 25 ఎంపీ స్థానాలు.. మొత్తం రెండొందల స్థానాలకు ఏకంగా 100 స్థానాలు.. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు పోటీకి దిగుతున్నారు. సామాజిక న్యాయం ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోండి. వైఎస్సార్‌సీపీ తరపున బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎస్. వెంకట చిన అప్పలనాయుడు పోటీ చేస్తున్నారు. ఆయన్ని గెలిపించి సామాజిక న్యాయాన్ని గెలిపించాలి. విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌లను గెలిపించాలని ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

# రైతురుణమాఫీకి కట్టుబడి ఉన్నాం

### బిఆర్ఎస్, బిజెపిలవి దుష్ప్రచారాలు - కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కోమటిరెడ్డి





నల్గొండ,మే1(ప్రజా మంటలు): సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లుగా ఆగస్ట్ 15 కల్లా రైతులకు రుణమాఫీ చేసిచూపసుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భావోద్వేగంగా ప్రసంగించారు. గల్లీ నుంచి నన్ను ఢిల్లీ వరకు పంపిన మీకు నా చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువే. కాంగ్రెస్ కార్యకర్తల కోసం నా ప్రాణాలైన ఇస్తా. నాకు కొడుకు లేడు.. మీరే నా వారసులు.. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో నా సొంత డబ్బులతో 35 ఏసీలు పెట్టించిన. సీఎం వద్ద ఏ పని కావాలన్నా నేను చేసుకొస్తా.. భారీ మెజార్టీ మీరు ఇవ్వండి. కాబోయే ఎంపీ రఘు వీర్‌తో కలిసి సర్పంచ్ ఎన్నికల్లో మీ కోసం పని చేస్తాం. పేద పిల్లల చదువు బాధ్యత ప్రతీక్ ఫౌండేషన్ తీసుకుంటుందని మంత్రి తెలిపారు. నీటి కరువుకు కారణం బీఆర్ఎస్ పార్టీనే అని ఆరోపించారు. 2004లో 33 కిలోమీటర్ల ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తే కేసీఆర్ ఆ ప్రాజెక్టును పక్కన పెట్టేశారని విమర్శించారు. మూడేళ్లలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో రెండు వందల ఎకరాల్లో పది వేల ఇల్లు కడుతామన్నారు. కేటీఆర్, కేసీఆర్ మానసిక పరిస్థితి దిగజారిపోయిందని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసిలో వేసినట్టే అని అన్నారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతుందని, రాహుల్ ప్రధాని అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఆగష్టు పదిహేనులోపు రైతు రుణమాఫీ చేయకపోతే దేనికైనా సిద్ధమే అని సవాల్ విసిరారు. అగ్గిపెట్టె రావు మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.



## బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కృషాంక్ అరెస్ట్

### హైదరాబాద్ ఓయూ స్టేషన్‌కు తరలింపు

యాదాద్రి,మే1(ప్రజా మంటలు): భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ఇంచార్జీ కృషాంక్‌ను పోలీసులు బుధవారం నాడు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ చేయడంతో అదుపులోకి తీసుకున్నారు. కృషాంక్‌పై మంగళవారం పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వస్తుండగా చౌటుప్పల్ మండలం పంతంగి చెక్ పోస్ట్ వద్ద అతడిని అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కృషాంక్ యాక్టివ్‌గా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నారు. కృషాంక్‌పై కేసు నమోదు కాగా.. పోలీసులు అరెస్ట్ చేశారు. 2018కి ముందు కృషాంక్ కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. పంతంగి టోల్ ఎ÷–లాజా వద్ద అడ్డుకున్నారు. వాహనం తనిఖీ పేరిట 30 నిమిషాల పాటు ఆయన కారును ఆపారు. హైదరాబాద్ వెళ్లేందుకు అనుమతించాలని క్రిశాంక్ పోలీసులను కోరగా, ఉన్నతాధికారులు వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం క్రిశాంక్ కారులోనే చౌటుప్పల్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎక్కి.. చౌటుప్పల్ పీఎస్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై క్రిశాంక్ స్పందిస్తూ.. తనను ఎందుకు చౌటుప్పల్ పీఎస్‌కు తీసుకెళ్తున్నారో తెలియడం లేదని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అయితే చౌటుప్పల్ నుంచి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నట్లు తెలిసింది. కాగా, క్రిశాంక్‌పై ఓయూ పీఎస్‌లో కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

## నల్లగొండలో ఎగిరేది గులాబీ జెండానే

### రెండు ఎంపి సీట్లను గెలుస్తామన్న జగదీశ్ రెడ్డి



సూర్యాపేట, మే1(ప్రజా మంటలు): ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో ఎగిరేది గులాబీ జెండానే అని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండలం పాచ్యా నాయక్ తండాలో నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. నల్లగొండ, భువనగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం తథ్యం అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మోసపోయని ప్రజలు వాపోతున్నారు. కేసీఆర్‌ను వదులుకొని తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందని తెలిపారు. కొత్త పథకాలు ఇవ్వక పోగా కేసీఆర్ ఇచ్చినవి కొనసాగించలేని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు పక్కన పెట్టి ప్రజలకు సంబంధం లేని అంశాలతో కాంగ్రెస్, బీజేపీ నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను విస్మరించిన హస్తం పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కుమారి బాబు నాయక్, జడ్పీటీసీ సంజీవ నాయక్, పార్టీ అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఉట్కూరి సైదులు, సత్యం, గోవిందరెడ్డి, బాలాజీ నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రచారాలను ప్రజలు నమ్మరు

వరంగల్, మే1(ప్రజా మంటలు): బీఆర్ఎస్ పార్టీపై గోబెల్స్ ప్రచారం చేయడం ద్వారా పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందాలన ఇచూసే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో ఫేక్ వీడియోలు,ఫేక్ ప్రచారాలు ఎన్నో చేసినా ప్రజలు నమ్మలేదన్న విషయాన్ని గుర్తు చేశారు.
బీజేపీ చేసే అబద్దాలు, వీడియోలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బిజెపి వల్ల దేశానికి ఏమీ ఒరగలేదన్నారు. కెసిఆర్ మరోమారు ఎన్నికల ప్రచారంలోకి రావడంతో జనంఅడుగు అడుగునా నీరాజనం పలుకుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.

## సిఎం స్థాయి దిగజార్చేలా రేవంత్ ప్రసంగం

### భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శ

హైదరాబాద్, మే1(ప్రజా మంటలు): ముఖ్యమంత్రి హోదా స్థాయిని దిగజార్చేలా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. ఆయన మాటల్లో పస లేదని ప్రజలు గుర్తించారన్నారు. నాంపల్లిలోని భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, భారాస నేతల ప్రచారాన్ని ప్రజలు నమ్మరన్నారు. ఆఖరికి ఫేక్ వీడియోలు సృష్టించే స్థాయికి రేవంత్‌రెడ్డి దిగజారారని విమర్శించారు.రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారన్నారు. రాజ్యాంగాన్ని ధర్మ గ్రంథంగా చూస్తామని మోదీ, అమిత్‌షా చెప్పారని గుర్తుచేశారు. దాన్ని మార్చే ప్రసక్తే లేదని తమ పార్టీ అగ్రనేతలు చెప్పారని.. అంబేద్కర్‌ను అవమానించేలా రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే రాజ్యాంగానికి తూట్లు పొడిచేందుకు ప్రయత్నించారని లక్ష్మణ్ విమర్శించారు.

## నవ సందేహాలకు సమాధానం ఇవ్వండి

### సిఎం జగన్‌కు షర్మిల బహిరంగ లేఖ



అమరావతి, మే1(ప్రజా మంటలు): సీఎం జగన్‌కు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బహిరంగ లేఖ రాశారు. నవ సందేహాలకు సమాధానం చెప్పాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధుల దారి మళ్లింపు వాస్తవం కాదా? సాగు భూమినిచ్చే కార్యక్రమాన్ని ఎందుకు నిలిపివేశారు? 28 పథకాలను అర్ధంతరంగా ఎందుకు ఆపేశారు?ఎస్సీ, ఎస్టీలకు పునరావాస కార్యక్రమం ఎందుకు నిలిచిపోయింది? విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు ఎందుకు తీసేశారు? ఎస్సీ, ఎస్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి ఎందుకు సీట్లు నిరాకరించారు? ఎస్సీ, ఎస్టీలపై రాష్ట్రంలో దాడులు పెరిగాయి.. ఇది మీ వివక్ష కాదా? డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని ఎందుకు సమర్థిస్తున్నారు? స్టడీ సర్కిళ్లకు నిధులివ్వకుండా ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు' అని షర్మిల తన లేఖలో ప్రశ్నలను సంధించారు.

# కరెంట్ , సాగునీటి పైనే బిఆర్ఎస్ ఆశలు

లోక్‌సభ ఎన్నికల్లోనూ కెసిఆర్ పాపులర్ పథకాలు మరోమారు ప్రచారాంశం అవుతున్నాయి. రాజకీయ విమర్శలతో పాటు పథకాల పనితీరు ముందుకు వస్తున్నాయి. ఇందులో నిరంతర విద్యుత్, రైతుబంధు, కాళేశ్వరం నీళ్లు అంటూ కెసిఆర్ తన ప్రచారంలో ప్రదానంగా ప్రస్తావిస్తున్నారు. ఇవే ఓట్లు సాధిస్తాయని, కాంగ్రెస్, బిజెపిలను దెబ్బతీస్తాయన్న ధీమాలో కెసిఆర్ ఉన్నారు. అందుకే ప్రధానంగా 24 గంటలు కరంట్ అందించిన తీరును ఆయన బాగా ముందుకు తెస్తున్నారు. తాను అధికారంలో ఉండగా ఇచ్చిన కరెంట్‌ను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేకపోతున్నదని కెసిఆర్‌తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు బాగా ప్రచారం చేస్తున్నారు. కరెంట్, రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లతో రైతులను ఆకట్టుకునేలా ప్రచారం సాగిస్తున్నారు. గతంలో ఎండాకాలంలో ఊరూరా కరెంట్ ఇచ్చిన విషయాన్ని బాగా ఫోకస్ చేస్తురు. ఇప్పటికే ట్రాన్స్‌కో కూడా ఎక్కడా లోటుపాట్లు లేకుండా విద్యుత్ సరఫరాలో ముందున్నది. ప్రధానంగా ఈ నాలుగు మాసాల్లో కాంగ్రెస్ కూడా విద్యుత్ సమస్యను అధిగమించి పనిచేస్తోంది. గతంలో ఇచ్చిన మాదిరిగానే సరఫరా చేస్తున్నారు. అయితే దానిని కాదని కెసిఆర్ కరెంట్ కోతలు అంటూ ఈ మధ్య ట్వీట్లు చేస్తున్నారు. ఎందుకంటే కరెంట్ వెతలతో నానా కష్టాలు పడ్డ సామాన్యులకు, రైతులకు, పారిశ్రామికవేత్తలకు నిరంతర విద్యుత్ అలవాటయ్యింది. కరెంట్ లేదు..రాదు అన్న ఆలోచన లేకుండా చేసిన ఘనత కెసిఆర్‌దే. తెలంగాణ ఏర్పడ్డ తరవాత సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని నిరంతర విద్యుత్‌కు పెద్దపీట వేశారనే చెప్పాలి. ఇలాంటి నిర్ణయాలతో తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. అందుకే కరెంట్ కోతలు, ధాన్యం కొనుగోళ్లు, సాగు,తాగునీటి సమస్యలను ప్రధానంగా తమ ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు ఈ విషయాల్లో కాంగ్రెస్‌ను దోషిగా నిలబెట్టాలని చూస్తున్నారు. అలాగే ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు పాలనా వికేంద్రీకరణలో ఇదో మైలురాయిగా కెసిఆర్ చెబుతున్నారు. జిల్లాలను మారుస్తామని సిఎం రేవంత్ గతంలోనే ప్రకటించారు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. అయితే అడ్డదిడ్డంగా జిల్లాల ఏర్పాటు జరిగిందని అసెంబ్లీ సాక్షిగా సాఇఎం రేవంత్ ప్రస్తావించారు. అందుకే కాంగ్రెస్‌పై ఎదురుదాడికి అవసరమైన ఎజెండాను ఎత్తుకున్నారు. ప్రధానంగా కెసిఆర్ ఇప్పుడు రైతుల ఎజెండాను భుజానకి ఎత్తుకున్నారు. రైతుబంధుతో పాపులర్ అయిన కెసిఆర్ ఇప్పుడు వారినే నమ్ముకున్నారు. అలాగే వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన వారినే ఓటు బ్యాంక్‌గా గ్రహించారు. ఇందులో భాగంగానే భారతదేశంలోనే గొప్ప రైతులు, ధనవంతులైన రైతులు, ధనవంతులైన యాదవులు ఎక్కడ ఉన్నారంటే.. తెలంగాణ రాష్ట్రంలోనే అని చెప్పుకునేలా చేశానని అంటులన్నారు. దళితులు, గిరిజనుల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. దళితబంధు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీస్తున్నారు. దేశంలోనే అతి ఎక్కువ సమయంలో ఆర్థికప్రగతి సాధించాం.. అతికొద్ది సమయంలోనే ఇవన్నీ సాధించుకున్నాం. మిషన్ భగీరథ..కాళేశ్వరం ప్రాజెక్ట్.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం..ఇవన్నీ కూడా కెసిఆర్ కలల ప్రాజెక్టులు. నీళ్లు,నిధులు నియామకాలు అన్న స్లోగన్‌తో ఉద్యమాన్ని గమ్యం చేరేలా చేసి...అధికారం చేపట్టిన తరవాత ఇలాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లామని చెబుతున్నారు. ప్రస్తుతం అమలవుతున్న వాటిలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ముఖ్యమైనవి. వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేక చతికిల పడిందని అన్నారు. ఇక రెండు పడకగదుల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతున్నట్లుగా నాటి ప్రభుత్వం

ప్రకటించింది. అయితే ఎక్కడా లబ్దిదారులకు అవి అందలేదు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో గతంలో మునుపెన్నడూ జరగని పనులు జరిగాయని ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందజేసే మిషన్ భగీరథ, చెరువులను పునరుద్ధరించి వాటిలో పుష్కలంగా నీళ్లు ఉండేటట్టు చూసే మిషన్ కాకతీయ, రెండు పడక గదుల ఇళ్లు, 36లక్షల మందికి ఆసరా పథకం కింద పెన్షన్లు అందజేత వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా చేపట్టిందని మాజీమంత్రిలు కూడా అంటున్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటివి పేదలకు వరంగా నిలిచాయని, తులం బంగారం జోడించి ఇస్తామన్నా ఇవ్వడం లేదన్నారు. అన్నింటికి మించి హరితహారం కార్యక్రమం తెలంగాణకు పెద్ద అసెట్ అయ్యిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. మొక్కల పెంపకం పెద్ద ఉద్యమంగా సాగింది. నిరంతర విద్యుత్,నీటి సరఫరా, ఎరువులు విత్తనాలు అందచేత, పెట్టుబడి సాయం కింద ఎకరాకు 8వేలు అందచేసే కార్యక్రమం, రైతులకు బీమా పథకం..ఇవన్నీ కూడా అద్భుతాలు గానే చూడాలన్నారు. కెజి టూ పిజిలో భాగంగా గురుకులాల ఏర్పాటు కూడా ఓ విప్లవాత్మకమైన మలుపుగా చెప్పుకోవాలి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఇదో అపురూపమైన ఘట్టంగా చెప్పుకోవాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే మొండి ధైర్యం కెసిఆర్‌దని నిరూపించారని అన్నారు. తను చేపట్టిన పని విజయవంతంగా పూర్తి చేయడమే తప్ప వెనుదిరిగి చూడని ధృడచిత్తం కెసిఆర్‌కే సొందం. ఈ ఎంపి ఎన్నికల్లో కనీసం 12సీట్లు గెలవాలి ఢిల్లీలో పాగా వేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు.




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ ట్రస్క్రయిబ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి. mantalukathalu@gmail.com

## అసూయ



గోదావరి నది గలగలా పారుతుంది. దానికి ఒక కొండ అడ్డుగా రావడంతో అది తప్పుకొని మెలికలు తిరిగి ప్రవహిస్తోంది. అప్పుడే అక్కడకు నదిలో నీటిని త్రాగడానికి వచ్చిన నక్క ఒకటి ఆ నదిలో దప్పిక తీర్చుకుంటున్న వారిని, దానిని పూజిస్తున్న వారిని దూరం నుండి చూసింది. దానికి నదిపై అసూయ తయారైంది. అది అప్పుడే అక్కడికి వచ్చి ఆగిన ఒక పామును చూసింది . అది పాముతో " ఓ సర్పమా! ఆ నదిని చూసావా! నీలాగే మెలికలు తిరిగి ప్రవహిస్తూ అది నిన్ను అనుకరిస్తోంది. అందరూ దానిలో స్నానం చేసి దాని గొప్పతనాన్ని పొగడుతున్నారు. మరి నిన్నో! నీవు కనబడగానే శత్రువుగా భావించి నిన్ను బ్రతకనీయడం లేదు . నీవంటే వారికి ఇష్టం లేదు . నీకేం తక్కువ? నీవు ఆ నది అంత గొప్పదానివే కదా!" అని అంది.

దాని మాటలకు ఆ పాముకు నదిపై అసూయ కలిగింది. అది నదితో " ఓ నదీ ప్రవాహమా ! నన్ను అనుకరించుచు నాకు గౌరవం లేకుండా చేస్తావా!బీ నువ్వు నాకన్నా గొప్పదానివా! నేను తలుచుకుంటే ఎవ్వరినైనా కాటేసి చంపగలను" అని అంది. అప్పుడు నది ఏం మాట్లాడలేదు. కానీ అక్కడే ఉన్న ఒక ఏనుగు ఈ మాటలను విని నవ్వి "ఓ సర్పమా! నీవు ఏం గొప్ప పని చేస్తున్నావని నిన్ను వారు గౌరవించడం లేదు . ఆ నది అందరికీ త్రాగునీరు ,సాగునీరు అందిస్తోంది. అందరి దాహాన్ని తీరుస్తూ వారి కడుపులు నింపుతున్నది. అంతేకాకుండా కొండ లాంటివి దానికి అడ్డుగా ఉంటే వినమ్రంగా పక్కకు జరిగి ప్రవహిస్తున్నది. దాని వినయం ముందు నీవెంత ?"అని అంది .

అప్పుడు ఆ నాగుపాము "ఓ ఏనుగా! నేను అందరికీ కప్పలను ,ఎలుకలను తిని మేలు చేయడం లేదా! నన్ను వారు గౌరవించవద్దా! ఆ నదికన్నా నేను ఏమి తక్కువ?" అని అంది. అప్పుడు ఏనుగు "చూడు సర్పమా! ఆ నది ఎంతో అణకువగా ఉంది. కనీసం తన గురించి ,తన గొప్పదనం గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. తన పని తాను చేసుకొని పోతున్నది . గొప్ప వాళ్ళు ఈ నదిలాగే మౌనంగా ఉంటారు. నీలాగా ఇతరుల మాటలు విని వారిపై అసూయతో ఉండరు "అని అంది . ఆ మాటలను ప్రక్కనే ఉండి విన్న నక్క తన మూతిని వంకరగా తిప్పింది.

అప్పుడే అక్కడకు ఒక పొట్టేలు వచ్చింది .దాన్ని చూసిన నక్క" ఓ పొట్టేలా ! నీవు చాలా బలశాలివి . నీ కొమ్ములు చాలా బలం గలవి. నీవు వాటితో ఢీకొంటే ఎవరైనా వెంటనే క్రిందపడతారు. నీ బలం నీకు తెలియదు !"అని అంది. అది విన్న పొట్టేలుకు గర్వం పెరిగి " ఔను నక్క బావా! ఒక్క నీవే నన్నూ, నా బలాన్ని మెచ్చుకుంటున్నావు.

ఈ ఏనుగు నాపై అసూయతో నా బలం గురించి ఒక్క మాట కూడా నీతో మాట్లాడటం లేదు" అని అంది . అది విన్న ఏనుగు " ఈ నక్క మాటలకు నీవు పొంగిపోకు. అది జిత్తులమారి. స్వార్థం కలది . నీవే చాలా బలశాలి వైతే అది నిరూపించుకో !"అని అంది. అప్పుడు పొట్టేలు "ఓ ఏనుగా! నేను ఎవరినైనా ఢీకొంటే వారు ముక్కలైపోతారు. నా బలం గురించి ఈ నక్కకు తెలుసు. నా ప్రతాపం చూపమంటావా !"అని అంది. అది విన్న ఏనుగు నవ్వి " నీవు ఢీకొంటే ఎవరేం ముక్కలు కారులే! ముందు నీ ముందు ఉన్న ఒక పెద్ద బండ రాయిని ఢీకొట్టు . అది ముక్కలౌతుందేమో చూడు. దాన్ని ముక్కలు చేస్తే నీవు గొప్ప దానివే !"అని పొట్టేలును ఉడికించింది.

అది విన్న పొట్టేలు నక్క వారిస్తున్నా వినకుండా వెనుకకు వెళ్ళింది. ఒక్కసారి అది పరిగెత్తుకొని వచ్చి ఆ పెద్ద రాయిని ఢీకొనబోయింది. దాన్ని ఆపడానికి ఆ నక్క ముందుకు వచ్చింది. అంతే! ఆ పొట్టేలుకు వేగం అదుపు తప్పి ఆ రాయికి అడ్డుగా ఉన్న ఆ నక్కను ఢీకొనడంతో దానికి గాయాలైనాయి. ఈ హడావుడిలో ఆ నక్క ప్రక్కనే ఉన్న ఆ పామును తన కాలుతో తొక్కింది. ఆ పాము కూడా గాయపడింది.

అప్పుడు ఆ ఏనుగు " చూశావా ! పొట్టేలూ! నీకు చెడును నూరి పోసిన నక్క ,దాని మాటలు విని గర్వంతో మాట్లాడిన ఈ పాము నీ చేతనే శిక్షించబడ్డాయి . అందుకే మోసకారుల మాటలను విని ఇతరులపై అసూయ పెంచుకోగూడదు. దీని మాటలకు పొంగిపోయి నాకు నీ పైన అసూయ ఉందన్నావు. మన బలం మనం గుర్తెరిగి మెలగాలి. లేకుంటే మనమే నష్టపోతాం. గర్వం ఎవరికీ మంచిది కాదు. ఎంత ఎదిగినా మనం ఒదిగి ఉండాలి. అప్పుడే మనను ఎవరైనా గౌరవిస్తారు.

మీకు చేతనైతే ఆ నదిలా ఇతరులకు ఉపకారం చేయండి . అప్పుడే మిమ్మల్ని అందరూ గౌరవిస్తారు. అభిమానిస్తారు. ఆదరిస్తారు. అంతేగాని ఇలా మీరు మోసకారుల మాటలకు లొంగి అసూయను పెంచుకుంటూ పోతే మీకే నష్టం . తెలిసిందా !"అని అంది.

అది విన్న పాము, పొట్టేలు ఆ ఏనుగుతో " నీవు చెప్పినది నిజమే ఐరావతమా! ఆ జిత్తులమారి నక్క మాటలు విని మేము అలా ప్రవర్తించాం. పొగడ్తలకు పొంగకూడదని, ఇతరులపై అసూయ పనికిరాదని మాకు తెలిసింది. మరొకసారి నీలాంటి మంచి వారి మాటలే వింటాం. మాకు బుద్ధి వచ్చింది . మమ్మల్ని క్షమించు !"అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయాయి. నక్క కూడా ' కుయ్యో ', మొర్రో ' అంటూ అక్కడ నుండి జారుకుంది.

– సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి, 9908554535

# నిరంతర విద్యుత్ ఘనత కెసిఆర్‌దే

### సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత - ఢిల్లీలో పాగా వేయాలంటే టిఆర్ఎస్ గెలవాలి






**నిజామాబాద్,మే1 (ప్రజామంటలు):** తెలంగాణలో నిరంతరంగా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందించిన ఘనత నాటి సిఎం కెసిఆర్ మాత్రమేనని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఇప్పుడు దానిని సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. నిరంతరం కోతలు విధిస్తున్న ఘటనలు కోకొల్లలని, గ్రామాలకు వెళితే ప్రజలే చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర విద్యుత్‌ను సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. అలాగే గతంలో కెసిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను, రైతు కార్యక్రమాలను అమలు చేసిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేసారని అన్నారు. రైతులకు ఎకరానికి రూ.10 వేల పెట్టుబడి, అందించి పారదర్శకంగా నిలిచే పాలన అందించారని అన్నారు. రైతులు ఏవిధంగా మరణించినా రూ, 5 లక్షల బీమా అందిస్తోంది కేసీఆరే నన్నారు. రైతులకు రూ. లక్ష లోపు రుణాలను మాఫీ చేశామన్నారు. మిషన్ కాకతీయలో చెరువులను అభివృద్ధి పరచారన్నారు. చెరువులకు నీళ్లు కావాల్నా.. రైతుబీమా కావాలన్నా.. కెసిఆర్ కారణమని తెలిసిపోయిందన్నారు. ఎంపి ఎన్నికల్లో కనీసం 12సీట్లు గెలవడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఓవైపు సంక్షమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధిలోనూ అగ్రగామిగా రాష్ట్రాన్ని నిలుపుకున్నామని అన్నారు. ప్రజలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మరోమారు కారుగుర్తుపై ఓటు వేయాలన్నారు. ఇకపోతే అన్ని వర్గాల వారికి చేయూత నందిస్తున్న కారణంగా కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.దేశంలోనే అభివృద్ధి పరంగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్‌వన్ స్థానంలో నిలిపి ఉత్తమ సీఎంగా గుర్తింపు పొందారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వృద్ధులకు వెయ్యి, వికలాంగులకు రూ.1500 పింఛన్లు అందించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. తెలంగాణలో మరింత అభివృద్ధి జరుగాలంటే టీఆర్ఎస్ పార్టీ ఎంపిలను గెలిపించుకోవాలని ఆయన కోరారు. నిజామబాద్‌లో తమ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారని అన్నారు.

# ప్రజా సంక్షేమమే జగన్ పాలన లక్ష్యం

- ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత
- చంద్రబాబు, జపనసేనాని గుంటనక్కల్లా వస్తున్నారు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- మరోమారు పార్టీని అధికారంలోకి తేవాలి
- పార్టీ శ్రేణులకు సజ్జల పిలుపు



**అమరావతి,మే 1(ప్రజామంటలు):** ఎన్నికల వేళ గుంటనక్కలు ఏకమవు తున్నాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఘాటు విమర్శలు చేశారు. కొత్తగా భ్రమలు కల్పిం చేందుకు చంద్రబాబు ప్రయత్నాలు సాగిస్తున్నారని సజ్జల ఆరోపించారు. పొత్తులు లేకుంటే పాలిటిక్స్ లేవనే కలర్ ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో తన పాచికలు పారేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను తిప్పుకొట్టాలని ఆయన క్యాడర్ కు పిలుపునిచ్చారు..తెలుగుదేశం, జనసేన పార్టీని ఉద్దేశించిన ఆయన ఈ కామెంట్స్ చేశారు. ఆర్కెస్ట్రా పెట్టుకొని పగటి వేషగాడిలా, పిట్టలదొరలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లు సక్రమంగా పాలించిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో జగన్‌కు వస్తున్న ఆదరణ కూడా ప్రజల్లో ఆయనకు ఉన్న ఛరిష్మాను సూచిస్తోందని అన్నారు. సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సజ్జల రామకృరెడ్డి మాట్లాడారు. చంద్రబాబు వైఖరిపై సజ్జల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు హయాంలో అమలు చేసిన పథకాలను వైసీపీ రద్దు చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి పథకాలు చంద్రబాబు అమలు చేశారు, వాటిలో ఏం రద్దు చేశామో చెప్పాలన్నారు. అన్నా క్యాంటీన్‌ను, చంద్రన్న కానుకలపై డప్పు కట్టుకోవటం మినహా చేసిందేమీ లేదన్నారు. ప్రజానేత జగన్ మోహన్ రెడ్డి పదేళ్ళపాటు ప్రజల్లో తిరిగారు కాబట్టే ఆయన్ను నమ్మి జనం అధికారం కట్టబెట్టారని సజ్జల అన్నారు. ఎన్నికల్లో మరోమారు ప్రజలు జగన్‌కు మాత్రమే మద్దతు ఇవ్వటం తథ్యమని తెలిపారు. ప్రస్తుత రాజకీయాల్లో చాలా అలర్ట్‌గా ఉండాల్సిన పరిస్థితి ఉందని క్యాడర్‌కు సజ్జల సూచించారు. ఏ మాత్రం ఏమరు పాటుగా ఉన్నా వెన్నుపోట్లు, కత్తిపోట్లు ఉంటాయని అన్నారు. ప్రజలు ఆశలు పెట్టుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ సర్కార్‌ను దెబ్బతీసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసామని,మరోమారు అధికారంలోకి వచ్చి మరింతగా అబివృద్ధి చేస్తామని, అప్పటి వరకు అంతా కలసిపని చేయాలని సజ్జల పిలుపు నిచ్చారు. చరిత్ర కూడా అవకాశం ఇచ్చిందని, వచ్చే ఎన్నికల్లో 175 టార్గగెట్‌ను రీచ్ అవ్వటానిక అవసరమైన అన్ని వనరులను సద్వి నియోగం చేసుకోవాలని క్యాడర్‌కు సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి సంక్షేమ పాలన అందించడం జగన్‌కే సాధ్యమయ్యిం దని సజ్జల అన్నారు. జగన్‌ను ఎదుర్కొనే దైర్యం ఎవరికీ లేదని, ప్రజలు జగన్ పాలనపై నమ్మకంతో ఉన్నారని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రేణులంతా సమైక్యంగా పని చేసి మరోమారి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. చరిత్రలో ఏ నాయకుడికి రానంత ప్రజాదరణ జగన్‌కు వచ్చిందని అన్నారు. ఈ రాష్ట్రం మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుందనే నమ్మకంతోనే జగన్‌కు నాయకత్వాన్ని అప్పగించారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ప్రజల్లోకి వెళ్ళి ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసిన ఘనత జగన్‌కు దక్కిందని తెలిపారు. ఇలాంటి పాలన మరలా రావాలనే ప్రజలు ఎదురు చేస్తున్నారని తెలిపారు. మేనిఫెస్టోను అమలు చేశారు, కాబట్టే జగన్ సక్సెస్‌ఫుల్ లీడర్ అయ్యారని అన్నారు. గ్రామ స్థాయి నుంచి అన్ని వర్గాలను కలుపుకొని రెండే రెండు పేజిల్లో మేనిఫెస్టో ఇచ్చి ప్రజల నమ్మకాన్ని దక్కించుకోవటం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. 98.5 శాతం పనులు పూర్తి చాశామని ధీమాగా చెప్పలగలమని, అయితే జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయటం చంద్రబాబుకు సాధ్యం కాదని సజ్జల అభిప్రాయపడ్డారు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కొత్తపేట శివారులో గల ఏల్ఎంటి రోడ్ ని ఆనుకోని ఉన్న పంట పొలాల దగ్గర 11 కె.వి. ట్రాన్స్ఫార్మర్స్ కు తగిలి గ్రామంలోని కపురబోయిన మహేందర్ కు గేదె మృతి చెందినది. విద్యుత్ అధికారులు స్పందించి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

కోరుట్ల నియోజకవర్గంలో బుధవారం నిజామాబాద్ పార్లమెంటు ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి కి మద్దతుగా ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరీ లక్ష్మణ్ కుమార్. జీవన్ రెడ్డి ని నిజామాబాద్ పార్లమెంటు ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# ఈసారి సికింద్రాబాద్ ఎంపీ స్థానం బీఆర్ఎస్ దే

## పజ్జన్నకు మద్దతుగా కార్పొరేటర్ హేమలత ఇంటింటి ప్రచారం

సికింద్రాబాద్ మే 01 (ప్రజామంటలు):
ఈసారి సికింద్రాబాద్ లోక్ సభ స్థానం బీఆర్ఎస్ గెలవబోతుందని, ప్రజలంతా బీఆర్ఎస్ కు ఓటు వేసి అభ్యర్థి పద్మారావుగౌడ్ ను ఎంపీగా గెలిపించడానికి సిద్దంగా ఉన్నారని బన్సీలాల్ పేట కార్పొరేటర్ కుర్మ హేమలత అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ ఆదేశాల మేరకు బుధవారం బన్సీలాల్ పేట డివిజన్ లోని సోమప్పమఠం, జీవైఆర్ కాంపౌండ్, అరుణ్ జ్యోతి కాలనీ లో కార్పొరేటర్ హేమలత, పార్టీ ఎన్నికల ఇంచార్జీ వెంకట్ రెడ్డితో కలసి దాదాపు 200 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఉచిత విద్యుత్ పథకం సక్రమంగా అమలు కావడం లేదని, కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదని ప్రజలు ఈసందర్భంగా వీరి దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపైన ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని కార్పొరేటర్ హేమలత అన్నారు. ఎండ తీవ్రత అధికంగా



ఉన్నందున మద్యాహ్నం పూట విశ్రాంతి తీసుకొని, ఉదయం , సాయంత్రం రెండు పూటలా ప్రచారం నిర్వహించనున్నట్లు సీనియర్ నాయకులు కుర్మ లక్ష్మీపతి తెలిపారు. నాయకులు ప్రేమ్ కుమార్, నాగభూషణం,విజయ శంకర్, కుమార్ యాదవ్, పాహిమ్, లంబు శ్రీనివాస్, దేశపాక శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, మీడియా సెల్ ఇంచార్జీ సుంకపాక వినయ్ కుమార్, శ్రీనివాస్, రవి, విజయ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల 'ఎల్ఐసీ' లో ఎగిరిన "ఎవోఐ" జెండా

## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు

జగిత్యాల మే 01 (ప్రజామంటలు):



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో బుధవారం ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలను ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎవోఐ) జగిత్యాల శాఖ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్మికులకు, ఏజెంట్లకు 'మే డే' శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మే డే ఉత్సవాలు కార్మికులకు, కర్షకులకు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయని పేర్కొన్నారు. జగిత్యాలలో మొట్ట మొదటి సారిగా ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు జరుపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎఓఐ ప్రధాన కార్యదర్శి రేగొండ లక్ష్మికాంతం, కోశాధికారి మహంకాళి ప్రభాకర్, చీఫ్ అడ్వైజర్ ఏనుగు గంగారెడ్డి ల ఆధ్వర్యంలో ఏజెంట్స్ అందరూ కార్మికులకు, శ్రేయోభిలాషులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, క్లియా డివో అక్కినపెల్లి చంద్ర శేఖర్, ఉద్యోగ సంఘ నాయకులు రాం ప్రసాద్, రిటైర్డ్ ఎంఈవో జల్ల అశోక్ తదితరులు కార్మికుల దినోత్సవం గురించి ప్రసంగించారు. ఎవోఐ నాయకులు రౌతు నర్సయ్య, టి. రాజారెడ్డి, జి. రాజేశం, పుల్కం జలపతి, ఆనంద్ రెడ్డి, పుల్లూరి ఆంజనేయులు, తాటికొండ వినయ్, నల్ల మనోహర్, రవి, సతీష్, ఎల్ఐసి సిబ్బంది కొండ్లెపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

సికింద్రాబాద్ మే 01 (ప్రజామంటలు):
సిటీలోని మాదాపూర్ సీసీఆర్టీ వేదికపై టెంపుల్ ఆఫ్ కూచిపూడి వ్యవస్థాపకులు కూచిపూడి నృత్య గురువు శ్రీనయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. స్వర్ణ భారతి వ్యవస్థాపకులు గురువు నారోజు మోహన్ ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన తిలకించి, వారి ప్రతిభను మెచ్చుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతీయ సంస్కృతులను పిల్లలకి నేర్పించి, వచ్చే తరాలకు భారతీయ కళలను అందించే మార్గంలో తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. టెంపుల్ ఆఫ్ కూచిపూడి నృత్య ప్రదర్శన విజయవంతం చేసినందుకు చిన్నారులను, వారి తల్లిదండ్రులను నిర్వాహకులు అభినందించారు.

# మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించిన సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు రాములు

ఎల్కతుర్తి మే 01 (ప్రజామంటలు):



ఎల్కతుర్తి మండల కేంద్రంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కార్మికుల జెండాను ఆవిష్కరించి మాట్లాడారు 138 ఉత్సవాల సందర్భంగా నిమ్మల మనోహర్ అధ్యక్షతన జరిగింది ఇప్పటివరకు కార్మికులు కర్షకులు శ్రమజీవులు భవన నిర్మాణ కార్మికులు అదేవిధంగా ఆర్టీసీ ఆటో మరియు అసంఘటిత కార్మికులు ఉద్దేశించి మాట్లాడినాడు. అమెరికా దేశంలోని చికాకు పట్నంలో జలియన్వాలాబాగ్లో దాదాపు నాలుగు వేల పైచిలుకు కార్మికులు ధర్నా చేస్తా ఉంటే వారిని అప్పటి ప్రభుత్వాలు లాటి చార్జి చేసి తుపాకీ తూటాలు కురిపించి దాదాపు నాలుగు వేలుకు పైచిలుకు మంది కార్మికులు చనిపోవడం జరిగింది ఆ చనిపోయిన రక్తపు మడుగుల్లో గుర్రాలతో తొక్కిచ్చినటువంటి రక్తంలోంచి ఆ జెండాను పులిమి అదే అదే రోజు ప్రపంచ నలు మూలల అన్ని దేశాల నుండి ఎత్తిన జెండా మేడేగా పరిమించబడ్డది. అదే రోజు కార్మికులు చేస్తున్నటువంటి సమ్మెలో భాగంగా 24 గంటల పని దినానంగాను ఎనిమిది గంటలు విశ్రాంతి ఎనిమిది గంటలు నిద్ర కోసం ఎనిమిది గంటలు శ్రమ కోసం విభజించబడ్డాయి దానికనుగుణంగానే అదే రోజు ప్రపంచంలోని కార్మిక లోకం 12 గంటల పని దినాల నుండి విముక్తి పొంది 8 గంటల పని దినాలుగా పరిగణించబడ్డాయి ఈరోజు ను ప్రపంచ దేశాలలో మతాలకు దూరంగా కులాలకు దూరంగా వర్గాలకు దూరంగా మేడే దినాన్ని ప్రపంచంలోనే అన్ని పనుల కన్నా సంతోషంగా జరుపుకోవడం జరుగుతుంది మేడే గుర్తుగాను ఆడవాళ్లు చేత పూనే కొడవలిగా మగవాళ్లు చేత్తోపట్టే సుత్తిని గాని ఈ రెండిటిని కలిపి సుత్తి కొడవలి గుర్తుగా పరిమించబడ్డాయి ఇది 1886 నుంచి ఉద్యమం చేస్తూ చివరకు 1889 మే ఒకటవ తేదీన మేడేగా జరుపుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాసు కామర వెంకటరమణ మండల కార్యవర్గ సభ్యులు తండమండయ్య, మర్రి విజయ్, యల్లా భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, గడ్డం సంజీవ్, మర్రెపల్లి తిరుమల, ఇడ్లీ రాజు, వేముల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వినోద్ కుమార్ ను లక్ష మెజార్టీతో గెలిపించాలి

## కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

ఎల్కతుర్తి మే 01 (ప్రజామంటలు):



ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామములో కరీంనగర్ పార్ల మెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామములో ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది అని తెలిపారు ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ.... కెసిఆర్ రే మళ్లీ రావాలని కోరుకుంటున్న తెలంగాణ ప్రజానీకమని కెసిఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టినటువంటి పథకాలను హామీ ఇచ్చినట్టుగానే పూర్తిస్థాయిలో అమలు చేశారని రైతులకు రైతుబంధు అనివార్య కారణాల వల్ల రైతుకు జరగరని జరిగితే వారికోసం రైతు బీమా ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి కింద లక్ష 116 రూపాయలు వృద్ధులు వితంతు వికలాంగులకు ఇచ్చిన హామీల మేరకు వారికి పెన్షన్ అమలు చేసిన విధానాన్ని రాష్ట్ర ఆదాయం పెంపొందించడం కోసం చేసిన కృషి మరియు రైతులకు 24 గంటల ఉచిత కరెంటు తాగునీరు సాగునీరు అందించాలని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల కళ్ళల్లో ఉన్నటువంటి ఆనందం ఏ విధంగా ఉందో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఏ విధంగా ఉందో అని ప్రజలకు వివరించికుంటూ అభివృద్ధి సంక్షేమ జరగాలంటే అది కేవలం బిఆర్ఎస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన గ్యారెంటీలను చూపి రైతులను మహిళలను విద్యార్థులను ఉద్యోగస్తులను మోసం చేసి అధికారం కైవసం చేసుకున్నప్పటికీ వారు ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో పూర్తి చేస్తున్న పనులు పూర్తి చేయకుండా మైకు దొరికిందంటే కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించాలని కరీంనగర్ ను అభివృద్ధి పథంలో నడిపించినటువంటి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను లక్ష మెజార్టీతో గెలవబోతున్నాడని తెలిపారు ఈ కార్యక్రమములో ఇందిరానగర్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ తో పాటుగా, గ్రామ యూత్ అధ్యక్షులు, కడారి మురళి, యూత్ ఉపాధ్యక్షులు, సందేలా నరేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,రాజారాం, సాత్తూరి ఐలయ్య, మాజీ వార్డ్ సభ్యులు, కడారి సందీప్, కడారి సురేందర్, కడారి రవి, మిట్టపల్లి కొమురయ్య, గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న జీవన్ రెడ్డి

## సహకరిస్తా మద్దతు తెలపండి



జగిత్యాల మే 01 (ప్రజామంటలు):
ఆర్యవైశ్య సోదరులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉండి సహకరిస్తానని తనకు మద్దతు తెలిపాలని నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టీ. జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వైశ్య భవనంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘ ఆత్మీయ సమ్మేళనం లో జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులు తనకు మొదటి నుండి మద్దతు తెలుపుతున్నారని అదేవిధంగా ఎంపీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశ్యులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ బాధ్యులు, సభ్యులు జీవన్ రెడ్డికి పుష్ప గుచ్ఛము అందజేసి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ బాధ్యులు, సభ్యులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ కామ్రేడ్ ఓంకార్ ప్రథమ వర్ధంతి

ఉస్మానియా యూనివర్శిటీ మే 01 (ప్రజామంటలు):




యూనివర్సిటీతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా నిర్వహించాలని దీనికి మిత్రులందరికీ సహకరించాలని నిర్వాహకుడు తుల రాజేందర్ కోరారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న చివరి రోజులలో మిత్రులు కృష్ణారావు,రవీందర్, అజితలు కుటుంబ సభ్యులకన్నా ఎక్కువగా చూసుకొన్నారని, అజిత్ దంపతులు తల్లిదండ్రులులా అదుకొన్నారని, వారి సేవలు మరువలేనివి మిత్రులు కొనియాడారు. మిత్రులు, సహచరులు ప్రో. వినయ్ బాబు, ప్రో.రాములు, తులసి సంపత్, కాసారపు సంజీవ్ గౌడ్, సంధ్య, బదురొద్దీన్, గురువా రెడ్డి, నాగేశ్వర్రా వు, శ్రీధర్, మామిడిపల్లి అశోక్, పాల్గొన్నారు.

# బీసీల సమస్యలను పరిష్కరించే అభ్యర్థికే మా మద్దతు: బీసీ సంఘాల జెఎసి

కరీంనగర్ మే 01 (ప్రజామంటలు):



బీసీ సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికే పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఇస్తామని బీసీ సంఘాల జెఎసి నాయకులు తెలిపారు. కరీంనగర్ లోని ఒక హోటల్లో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు రాచమల్ల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వివిధ బీసీ సంఘాల నాయకుల సమావేశంలో బీసీ సంఘాల జెఎసి సీనియర్ నాయకుడు కేశిపెద్ది శ్రీధర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... జిల్లాలోని అలాగే రాష్ట్ర మరియు దేశంలోని ఓబీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికే మా మద్దతు ఉంటుందని అన్నారు.కేంద్రంలో ఓబీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అలాగే మహిళా బిల్లులో బీసీ మహిళా కోటా స్పష్టంగా పొందుపరచాలని అన్నారు. బీసీ కులగనన చేపట్టి చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల ఏర్పాటుకు మద్దతు తెలిపే అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి, రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

### మోడీ అభివృద్ధి పథకాల గురించి వివరించి

### కమలం పువ్వు గుర్తుకు ఓటెయ్యాలని కోరిన డా. భోగ శ్రావణి

జగిత్యాల రూరల్ మే 01 (ప్రజామంటలు):
భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కి మద్దతుగా జగిత్యాల రురల్ మండల్ తిమ్మాపూర్ గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి, పథకాల గురించి వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ని గెలిపించాల్సిందిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి అభ్యర్థించినారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, తరాల మహేష్, మెరుగు ఉమేష్, కోడిపెల్లి రవి, కోడిపెల్లి అరవింద్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగిత్యాలలో ఘనంగా "మే డే" వేడుకలు

జగిత్యాల ప్రతినిధి మే 01 (ప్రజామంటలు):




మేడే సందర్భాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లాలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవింద్ పల్లె చౌరస్తాలో ఏ ఐ టీ యూ సి ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో వెన్న మహేష్ ,ముక్రం, అథిక్, అక్రం, కోరుకంటి శ్రీనివాస్, రాజు, శంకర్ అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

**పెగడపల్లి మండల కేంద్రంలో..**

పెగడపల్లి మండల కేంద్రంలో 138వ ఏఐటీయూసి జెండాను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. పెగడపల్లి మండల కేంద్రంతోపాటు కిచులాటపల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లో జెండా ఆవిష్కరణ అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ.... ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా అసంఘటిత కార్మికులు సంఘటితమై తమ హక్కుల సాధనకై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, మండల కన్వీనర్ రాచర్ల సురేష్ మండల నాయకులు విలాసాగరపు రమేష్, ఉప్పులంచ రాము, జుట్టు శేఖర్, మెరుగు శ్రీనివాస్, ఎంపిటిసి బొమ్మన జమున- స్వామి ఐల్నేని సాగర్ రావు,పలుమారు మల్లేశం, పెద్ది రమేష్, బొమ్మనశంకర్, బొమ్మన బాబు, వద్లూరి రాజయ్య, కోలపురి హనుమంతు, రౌట్ల స్వామి, ఎర్రయ్య, సిగిరి రాజకుమార్, తడగొండ అంజయ్య,రౌట్ల లచ్చయ్య, భోగ అంజయ్య, మల్లారపు అంజయ్య, నంది రాజయ్య, బక్కశెట్టి లచ్చయ్య, మల్లారపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొరుట్లలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని నిజామాబాద్ ఎం.పి. అభ్యర్థి టి. జీవన్ రెడ్డి కి, చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చిన జగిత్యాల మున్సిపల్ చేర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



## బారాస ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డికి మద్దతుగా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ప్రచారం





జగిత్యాల మే 01 ( ప్రజామంటలు):
జగిత్యాల రూరల్ మండలములోని హాబ్సిపూర్, సంఘంపెల్లి, కల్లెడ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఉపాధి హామీ కూలీలతో సమావేశమై బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డికి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచార సరళిని చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో జమ్మికుంట లో మేడే వేడుకలు



జమ్మికుంట మే 01 (ప్రజామంటలు):
ప్రపంచ కార్మిక పోరాటస్ఫూర్తి దినోత్సవాన్ని, పురస్కరించుకొని, జమ్మికుంట రామలింగేశ్వర మిల్లు వద్ద రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ యూనియన్ అధ్యక్షులు బైరం సమ్మయ్య, ఆవిష్కరించడం జరిగినది. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎస్బిఐ యూనియన్ మండల కార్యదర్శి గేరా రాజకుమారి జండా ఆవిష్కరణ చేయడం జరిగినది, ట్రాన్స్పోర్ట్ అమలీ యూనియను ఆధ్వర్యంలో, సిఐటియు మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్ జెండా ఆవిష్కరించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న, సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ%%. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు, కనీస వేతనాలు అమలు చేయడంలో, ఉద్యోగ భద్రత కల్పించడంలో, పిఎఫ్ ఇఎస్ఐ, పెన్షన్, సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు. కార్మికుల పక్షపాతం అని చెప్పుకుంటున్న, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, మే డే, ప్రపంచ కార్మిక దినోత్సవం రోజు కూడా, యదేచ్ఛగా, సెలవు దినం ప్రకటించకుండా, పెట్టుబడుదారులకు కార్పొరేట్లకు, వ్యాపారవేత్తలకు కొమ్ముకాస్తూ, ఉద్యోగస్తులతో కార్మికులతో, బెదిరింపులకు పాల్పడుతూ పనులు చేయించుకుంటున్నారని, ఇలాంటి ప్రభుత్వాలు ఎవరి పక్షాన ఉన్నాయో కార్మికులు ఆలోచించి ఈ యొక్క రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కేంద్ర ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఆపరేటర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అడెపు రాజనర్సు, యూనియన్ మండల కార్యదర్శి గడ్డం శోభన్, కన్నం సదానందం, పుల్లూరి రాములు, బండ సురేష్, ఎర్రం రాజు నవిను, నిమ్మల రమేష్, కుసుమ రవి, తిరుపతి, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయం మాజీ చైర్మన్ డా. చంద్రశేఖర్ గౌడ్ కాంగ్రెసులో చేరిక

### కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన జీవన్ రెడ్డి



జగిత్యాల మే 01 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో జగిత్యాల జిల్లా గ్రంథాలయ చేర్మెన్ చంద్రశేఖర్ గౌడ్ బుధవారం నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అబ్యర్ధి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ముంజాల రఘువీర్ గౌడ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా 138 వ మేడే దినోత్సవం



జమ్మికుంట మే 01 (ప్రజామంటలు):
ఇల్లందకుంట మండలంలో ఇల్లంతకుంట, మల్యాల, వంతడుపుల గ్రామాలలో మేడే 138 వ ఉత్సవాలు ఘనంగా జరుపుకొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చెల్పూరి రాము. మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 1886 సంవత్సరంలో 8 గంటల పని విధానం కోసం కొన్ని వేల మంది కార్మికులు రోడ్ల మీదకు వచ్చి వారి న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన కార్యక్రమం చేస్తుంటే అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరపడం జరిగిందని ఆ కాల్పుల్లో కొందరు కార్మికులు వీరమరణాలు పొందారని వారి స్ఫూర్తితోనే ప్రతి సంవత్సరం మే డే ఉత్సవాలను జరుపుకొని వారి ఆశయాల ను సాధించుకోవడం కోసం కార్మికులందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు భారతదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి న్యాయమైన డిమాండ్లను తీర్చడంలో విఫలమవుతున్నాయని శ్రమకు తగ్గ ఫలితం రాక చాలామంది కార్మికులు తక్కువ వేతనంతో ఎక్కువ పని చేసి అనారోగ్యాల పాలవుతున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో %దీజీ% బిజెపి ప్రభుత్వం ప్రతి ఒక్క వ్యక్తి 178 రూపాయలకు మాత్రమే పనిచేయాలని చట్టం తీసుకొస్తున్నారని ఇప్పుడున్న ధరలకు ఒక చిన్న కుటుంబం 178 రూపాయలకు బతకడం చాలా కష్టమని పేర్కొన్నారు. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనదేశంలోని సంస్థలను ఆదాని, అంబానీలకు తాకట్టు పెడుతూ వారికి లక్షల కోట్ల రాయితీలు ఇస్తూ వారి కార్పొరేట్ వ్యాపారాలు గా తీర్చిదిద్ది వారికి అండగా నిలబడుతున్నారని అన్నారు. మనదేశంలో 144 కోట్ల జనాభాలో దాదాపు 70% కార్మికులే ఉన్నారని వారు వివిధ రంగాల్లో వారి చెమటోడ్చి పనిచేస్తున్నారని వారికి అండగా ఉండకుండా కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో 29 కార్మిక చట్టాలు ఉంటే వాటిని అన్ని క్రోడీకరించి కేవలం 4 చట్టాలుగా చేసి కార్మికుల ప్రయోజనాలన్నీ వారికి వచ్చే వివిధ రకాల ప్రయోజనాలను రాకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కార్మికులందరూ ఐక్యతగా ఉండి మన సమస్యలను పోరాటాల ద్వారానే పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జమ్మకం వెంకన్న, రావుల ఎల్లయ్య. సిఐటియు గ్రామ అధ్యక్షులు గురుకుల రాజేందర్, గురుకుంట్ల కట్ట స్వామి, ఓదెలు, దొడ్డే రాజేందర్, కొమురయ్య, కిరణ్, సదయ్య, రవి, ఐలయ్య, సారయ్య, చిలుక రవి, మల్లయ్య, రవీందర్, కార్మికులు 60 మంది పాల్గొన్నారు.

### చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చేల్పూరి రాము

## కెసిఆర్ నువ్వు ఎన్ని బస్సు యాత్రలు చేసినా ఈ ఎన్నికల్లో మీ పార్టీ భూస్థాపితమే

### యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సజ్జద్



జమ్మికుంట మే 01 (ప్రజామంటలు):
జమ్మికుంట లో బుధవారం రోజున యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ఉపధ్యక్షులు మహమ్మద్ సజ్జద్ మాట్లాడుతూ.... గడచిన పది సంవత్సరాల కాలంలో మీరు చేసిన అభివృద్ధి ఏదీ లేదు. మళ్లీ ఈనాడు ఒక దొంగ డ్రామా వేసుకొని బస్సు యాత్రల పేరిట ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడగడానికి వస్తున్నాడు. మీరు ఎన్ని డ్రామాలు వేసిన మిమ్మల్ని ప్రజలు ఎప్పుడో తిరస్కరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు అభివృద్ధి చేయలేకపోవడమే కాకుండా కొన్ని వేల రూపాయలు మీ దగ్గర ఉన్న ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని మీరు గాని మీ మీ సొంత లాభాల కోసం ఖజానాలను నింపుకున్నారు. ఆనాడు విద్యార్థులు గాని ప్రజలకు గాని చాలా రకాలుగా ఇబ్బందులు జరుగుతున్నాయని మీడియా తరఫున గాని ఉద్యమాల తరఫున గాని చేసినప్పటికీ మీరు ఎలాంటి స్పందన లేకుండా కేవలం ఫామ్ హౌస్ కి మాత్రమే పరిమితమై ప్రజల ఇబ్బందులను పక్కనపెట్టి మీ యొక్క దొంగ పాలనను నడిపించారు. అందుకే ఇన్ని సంవత్సరాల మీ పాలనలో అంత శూన్యమే ఉంది కాబట్టి ఈ రానున్న లోక్ సభ ఎన్నికలలో మీయొక్క పార్టీ కూడా గుండు సున్నా అయితదని హెచ్చరిస్తా ఉన్నాం కావున మీకు ఇప్పుడు ఓట్లు అడిగే అర్హత లేదు కేసీఆర్ మీరు గత 10 సంవత్సరాలలో మీరు చేసిన అవినీతి చిన్న పిల్లల నుండి మొదలు పెడితే ముసలమ్మల దాకా తెలిసింది. గడిచిన సంవత్సరాల కాలంలో నీకు గుర్తు రాని ప్రజలు ఈ రోజు గుర్తుకు వచ్చారా కేసీఆర్ అని ఆయన మండి పడ్డారు.



## బన్సీలాల్ పేట లో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

సికింద్రాబాద్ మే 01 (ప్రజామంటలు):
సికింద్రాబాద్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ కు మద్దతుగా బుధవారం బన్సీలాల్ పేట డివిజన్ లోని బోయిగూడ, రైల్వే కాలనీ, సున్నంబట్టి లో స్థానిక డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రచార పాదయాత్రను నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేశన్ రాజు, సీనియర్ నాయకులు ఏసూరి మహేశ్, శ్రీకాంత్ రెడ్డి, అమృతమ్మ, దుర్గా, అనిత రెడ్డి, కుశాల్, రాంబాబు, లంబు శ్రీను, రాంబాబు, కౌసల్య, శ్రీరాములు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధం కొనసాగిస్తుందని అనుమానంతో 'కోడల్ని చంపిన మామ'

సారంగాపూర్ మే 01 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లిలో దారుణం చోటు చేసుకుంది.. వివాహేతర సంబంధం కొనసాగిస్తుందనే అనుమానంతో సొంత కోడలిని మామ కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. ఆకుల మౌనిక భర్త ఉపాధికోసం విదేశాలకు వెళ్లగా ఇద్దరు పిల్లలతో ఇంటి వద్దే ఉంటోంది. వివాహేతర సంబంధం కొనసాగిస్తుందనే అనుమానం పెంచుకున్న మామ రాజిరెడ్డి బుధవారం ఉదయం ఇంట్లో ఉన్న మౌనిక ను కత్తితో గొంతు కోసం దారుణంగా హత్య చేశాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడు రాజిరెడ్డిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## మా గడ్డపై వచ్చి బెదిరిస్తే ఊరుకోం

### నిజాం కు పట్టిన గతే పడుతుంది


### భయపెడితే పెడితే భయపడేవారు లేరిక్కడ

### కేసులకు రేవంత్ రెడ్డి బెదరడు

### మీకు ఈడి, సిబిఐ లు ఉంటే నాకు ప్రజలున్నారు

### కాంగ్రెస్ తోనే అభివృద్ధి

### కోరుట్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి



కోరుట్ల మే 01 (ప్రజామంటలు):
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు కోరుట్ల శివార్ లో జరిగిన జన జాతర భహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా మేడే సందర్బంగా కార్మికులకు, కర్షకులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమని గడీల పాలన అంతమై ప్రజా పాలన మొదలైందని నా పై అక్రమ కేసులు పెట్టిన కెసిఆర్ నడుం విరిగిపడి ఇంట్లో పడుకున్నాడని అన్నారు. అనంతరం బీజేపీ, మోదీ మరియు అమిత్ షా పై విరుచుకుపడిన సీఎం దేశానికి ప్రధాని,పెద్ద వారు అని మోదీకి గౌరవం ఇస్తే నా ఊరికి వచ్చి నన్నే బెదిరిస్తారా మీరు బెదిరిస్తే బెదిరే వారు లేరిక్కడ మీ దగ్గర సిబిఐ, ఈడి లు ఉంటే నాకు నాల్గున్నర కోట్ల ప్రజలు అండగా ఉన్నారని భయపెట్టి పెత్తనం చేయాలంటే నిజాం ప్రభుత్వానికి పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు. దేశానికి, రాష్ట్రానికి బీజేపీ ప్రభుత్వం ఇచ్చింది ఏమి లేదని ప్రజలను తప్పు దోవ పట్టిస్తూ అన్ని తామే చేస్తున్నట్టు బీజేపీ వాళ్ళు ప్రవర్తిస్తున్నారని తెలంగాణ కు బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు తప్ప ఏమి లేదని గాడిద గుడ్డు తో ఉన్న గుర్తు ను ప్రజలకు చూపిస్తూ నినాదాలు చేయించారు. ఈ ఎన్నికలు ఆశామాషి ఎన్నికలు కాదని ఒక ప్రత్యేక పరిస్థితి లో వచ్చిన 18వ పార్లమెంట్ ఎన్నికలని ఈ ప్రత్యేక పరిస్థితుల్లో వచ్చిన ఎన్నికల్లో బీజేపీ అబుకి బారు 400అనే నినాదం తో వచ్చిందని బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ రద్దు చేయాలని చూస్తుందని దీనివల్ల మైనారిటీ, దళిత, గిరిజనులకు అన్యాయం జరుగుతుందని కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేట్టు చేయాలని ఆ విధంగా చేస్తే అధికారం లోకి వచ్చిన వెంటనే కుల గణన చేపడుతామని పాద యాత్రలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చాడని, తెలంగాణ లో కుల గణన ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. నిజామాబాద్ పార్ల మెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి చాలా అనుభవం కలవారని గత 40 సంవ త్సరాలుగా ప్రజా సేవలో ఉన్నారని ఆయన కు ఇక్కడి ప్రజల సమస్య లు తెలిసినట్టుగా ఇంకా ఎవరికి తెలియవని అన్నారు. మీ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ పోయిన ఎన్నికలలో పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ వ్రాసి ఇచ్చాడని కానీ ఐదేండ్లయినా తేలేదని ఇంకా నేను ఈ పార్లమెంట్ నియోజకవర్గంను అభివృద్ధి చేశామని చెప్పుకొని ఓట్లు అడగడం హాస్యాస్పదంగా ఉందని ఏద్దేవా చేశారు. అభివృద్ధి కావాలంటే ఎంపీ అభ్యర్థి ప్రజల మనిషి జీవన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... నన్ను గెలిపిస్తే నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ముత్యం పేట చెక్కర కర్మాగారాన్ని తెరిపించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ సభలో మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, జువ్వాడి నర్సింగ రావు, కృష్ణా రావు, కొంరెడ్డి కరం నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'మే డే' సందర్భంగా జెండా ఆవిష్కరణ



ఎల్కతుర్తి మే 01 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలంలోని సుందరయ్య నగర్ కాలనీలో మే డే సందర్భంగా జెండా ఎగరవేసిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప. వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప, హనుమకొండ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా, ప్రధాన కార్యదర్శి, గుమ్మడిరాజుల రాములు, కమిటీ సభ్యులు, అంబాల మమత, దుంపేటి, అరుణ, రేణుక, గొల్లె రాధ, పంగ ఎలీషా, ముద్రకోళ్ల యాదగిరి, తూర్పాటి శ్రీను, ముద్ర కోళ్ల వెంకటేష్, అన్న రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## వడ్డెర వెల్ఫేర్ సొసైటీ గొల్లపెల్లి పట్టణ అధ్యక్షులుగా ఓర్సు విజయ్

గొల్లపల్లి మే 01 (ప్రజామంటలు):
గొల్లపెల్లి మండల కేంద్రంలోని వడ్డెర వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వెల్ఫేర్ సొసైటీ పట్టణ అధ్యక్షులు ఒర్సు విజయ్ ఉపాధ్యక్షులుగా దండ్ల రమేష్ ప్రధాన కార్యదర్శిగా ఇడగోటి సురేందర్ కోశాధికారి ఇడగోటి రాజు కుల సభ్యుల ఆద్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వెల్ఫేర్ సొసైటీ – గొల్లపెల్లి కుల పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.



# జయరాం నాయుడు అరెస్ట్‌పై భగ్గుమన్న టీడీపీ

### త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట నేతల ఆందోళన

### టిడిపి నేతలపై అక్రమ కేసుల వెనక ఎమ్మెల్యే

అనంతపురం,మే1(ప్రజా మంటలు):
టీడీపీ నేత జయరాం నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట తెలుగుదేశం నేతలు ఆందోళనకు దిగారు. అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, టీడీపీ నేతలు నిరసన చేపట్టారు. గత అర్ధారాత్రి టీడీపీ నేత జయరాం నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసిన పోలీసులు నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. దీంతో ఉద్దేశపూర్వకంగానే తెలుగుదేశం నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆందోళన చేపట్టారు. ఓటమి భయంతో స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పోలీసులతో అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక డీఎస్పీ వీర రాఘవరెడ్డిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రజల్లో వస్తున్న జనాదరణ చూసే పోలీసులతో వైసీపీ ఎమ్మెల్యే అనంత వెంకట్రాంరెడ్డి కుయుక్తులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో టీడీపీ నేతలు బయట తిరగకూడదని కక్షతో అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. టీడీపీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు భారీ సంఖ్యలో టీడీపీ నేతలు, కార్యకర్తలు చేరుకున్నారు. కాగా.. గత అర్థరాత్రి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జయరాం నాయుడును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అర్ధరాత్రి నుంచి ధర్మవరం, ఇతర పోలీస్ స్టేషన్ల చుట్టూ ఆయనను తిప్పారు. జయరాం నాయుడు ఆచూకీ తెలపాలంటూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట టీడీపీ శ్రేణులు.. కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో జయరాం నాయుడు కుటుంబ సభ్యులను వన్ టౌన్ సిఐ రెడ్డప్ప బెదిరింపులకు గురిచేశాడు.

# ఎన్నాళ్లో వేచిన ఉదయం రంచన్‌గా 1ననే జీతాలు రాక

### ఆనందం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

అమరావతి, మే1(ప్రజా మంటలు):
వైసీపీ అధికారంలోకి వచ్చాక ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు మేడు సంబరం తెచ్చింది. ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న ఫస్ట్‌కే జీతాలు వారికి ఆనందం తెచ్చి పెట్టాయి. ఇంతకాలం రంచ్‌నాగా జీం రావాలని పడిన బాధలు అంతా ఇంతా కాదు. ఒకటో తారీఖున జీతాలు పడక ఉద్యోగులు ఎన్నో అవస్థలు పడ్డారు. అసలు నెలలో జీతాలు ఎప్పుడు పడతాయో తెలియని పరిస్థితులు ఎదురయ్యారు. జీతాల కోసం ఉద్యోగులు, పెన్షన్ కోసం పెన్షన్‌దారులు ఎంత ఎదురు చూశారో తెలిసిందే. మరో 12 రోజుల్లో ఎన్నికలనగా అనూహ్యంగా ఈ నెల మాత్రం జీతాల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఆశ్చర్యపోయేలా ప్రభుత్వం వ్యవహరించింది. గత నాలుగున్నరేళ్ల నుంచి ఒకటవ తేదీన జీతాలు, పెన్షన్లు పడిన దాఖలాలు లేవు. అయితే ప్రభుత్వ ఉద్యోగులను ఆశ్చర్యపరుస్తూ ఏపీ ప్రభుత్వం మే 1న జీతాలు, పెన్షన్లు వేసేసింది. పోలింగ్ తేదీ మే13న కావడంతో ప్రభుత్వం అలెర్ట్ అయ్యింది. మే ఒకటవ తేదీన బ్యాంకులకు సెలవు అయినప్పటికీ ఉదయం 10 గంటలకు ఉద్యోగులకు వేతనాలు, పెన్షనర్లకు పెన్షన్లు అకౌంట్లలో జమ అయ్యాయి. వైసీపీపై ఉద్యోగులు, పెన్షనర్లు గుర్రుగా ఉన్నారని ఒకటవ తేదీన వేతనాలు, పెన్షన్లతో గాలం వేసే ప్రయత్నం చేస్తున్నట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఒకటవ తేదీన వేతనాలు వేశారని వాట్సప్ గ్రూపుల్లో సెటైర్లు ప్రచారం అవుతున్నాయి. మోడల్ కోడ్ అమలులో ఉండటం వలనే జీతాలు వేశారని ఉద్యోగులు చెబుతున్నారు. ఎన్నికలు ఉన్నాయని... అందుకే జీతాలు అంటూ ఉద్యోగుల వాట్సప్ గ్రూపుల్లో మెసేజ్‌లు హల్‌చల్ చేస్తున్నారు. ఏది ఏమైనా నాలుగున్నరేళ్ల తర్వాత సరిగ్గా ఒకటో తారీఖున జీతాలు, పెన్షన్లు పడటడంతో అటు ఉద్యోగులు, ఇటు పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఎంపిగా గెలిపిస్తే మంత్రిగా సేవలందిస్తా

### ప్రత్యేక హోదా సాధించి తీరుతా - కడప జిల్లా ప్రచారంలో వైఎస్ షర్మిల

కడప,మే1 (ప్రజా మంటలు):



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల అధినేతలు క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను కడప ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో మంత్రిని అవుతానని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా సాధిస్తానని స్పష్టం చేశారు. బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలో జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. వైఎస్ఆర్‌కు జగన్ వారసుడు ఎలా అవుతాడని షర్మిల ప్రశ్నించారు. వైఎస్ఆర్ ఆశయాలను ఒక్కటి అమలు చేశాడా? అని అడిగారు. అధికారంలో ఉండి రైతులను అప్పుల పాలు చేశాడని విరుచుకుపడ్డారు. 'వైఎస్ఆర్ హయాంలో వ్యవసాయం పండగ. నేడు రాష్ట్రంలో అప్పు లేని రైతు లేడు. పంట నష్ట పరిహారం అని మోసం చేశాడు. ధరల స్థిరీకరణ నిధి అని ఛీట్ చేశాడు. నిరుద్యోగ బిడ్డలను వంచనకు గురిచేశాడు. 2.35 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని చెప్పి, అధికారం అనుభవించి ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. ఇవ్వాల్టికి రాష్ట్రంలో 2.25 లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి. నేను వైఎస్ఆర్ బిడ్డ.. పులి బిడ్డ. నా గుండెలో దమ్ముంది. న్యాయం కోసం ఎంపీగా పోటీ చేస్తున్నా. మళ్ళీ నిందితుడికి ఎంపీ సీట్ ఇవ్వడం అన్యాయం. మీరు న్యాయం వైపు ఉంటారా ? అన్యాయం వైపు ఉంటారో కడప గడ్డ ప్రజలు ఆలోచన చేయాలి. నేను పుట్టింది ఇక్కడే...ఇది నా గడ్డ. ఇక్కడే ఉంట.. ప్రజా సేవ చేస్తా అని' వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కడప ఎంపీగా అనాడు వైఎస్ఆర్ పని చేశాడు. వైఎస్ వివేకా కూడా ఎంపీగా గెలిచారు. ఇప్పుడు వైఎస్ఆర్ బిడ్డ కడప ఎంపీగా పోటీకి దిగింది. వైఎస్ వివేకాను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి. హత్య జరిగిన సమయంలో మాకు ఈ విషయం తెలియదు. సీబీఐ ఆధారాలు చూపించిన తర్వాత నమ్మాల్సి వచ్చింది. అన్ని ఆధారాలు అవినాష్ రెడ్డి హత్య చేశాడు అని చెబుతున్నాయి. అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా కర్ఫ్యూ సృష్టించారు. సీబీఐకి సహకరించకుండా అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా చూశారు అని' తేల్చి చెప్పారు.

# జగన్ పాలన నుంచి విముక్తే నా లక్ష్యం

**కూటమి ప్రభుత్వంతో బంగారబాట వేస్తాం**

**మళ్లీ అధికారంలోకి వస్తే ఉన్న భూములు లాక్కుంటారు**

**మండిపేట ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్**



అంబేద్కర్ కోనసీమ, మే1 (ప్రజా మంటలు):
మన అభిమాన హీరో చిరంజీవినే అవమానించిన జగన్ ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ దుర్మార్గ పాలన నుంచి ఏపీకి విముక్తి కల్పించాలన్నదే తన బలమైన లక్ష్యమని జనసేన పవన్‌కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండపేటలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం చేసే రైతు నష్టాల్లో ఉన్నాడని.. గంజాయి పండించే వైకాపా నేతలు లాభాల్లో ఉన్నారని వ్యాఖ్యానించారు. ద్వారంపూడి కుటుంబం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. దశాబ్దం నుంచి తనను చాలా రకాలుగా ఇబ్బందిపెట్టారని.. ప్రజాసంక్షేమం కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటానని చెప్పారు. పట్టాదారు పాస్‌పుస్తకాలపై ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉండాలి. ప్రధానిగా మోదీ ఉన్నందున పాస్‌పోర్టుపై ఆయన ఫొటో లేదే అని అన్నారు. వైకాపాకు ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గాలిలో దీపమే. మన ఆస్తి పత్రాలపై జగన్ హక్కు ఏంటని నిలదీయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గంజాయి గూండాలను ఉక్కు పాదంతో నలిపేస్తాం. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తాం. వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందిస్తాం. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తాం. దళారుల దోపిడీ అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపడతాం. సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను పంచాయతీలకే కేటాయిస్తాం. ప్రతిపక్షం కూడా లేకుండా కూటమి పార్టీలను గెలిపించాలని పవన్ కోరారు. బుధవారం మండపేట బహిరంగ సభలో జనసేనాని మాట్లాడుతూ... ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తామని.. రైతాంగానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు నేరుగా పంచాయతీలకు కేటాయిస్తామన్నారు. పోలీస్, రెవిన్యూ వ్యవస్థలను ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. జగన్ నాయకత్వంలో ద్వారంపూడి కుటుంబం రాష్ట్ర సంపదను దోచేస్తుందని ఆరోపించారు. 2014లో టీడీపీ, బీజేపీకి జనసేన మద్దతు ఇవ్వటం వల్ల ప్రభుత్వం ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. కులాల్ని దాటి వెళ్ళకపోతే రాష్ట్రం నాశనం అయిపోతుందన్నారు. తోట త్రిమూర్తులు, పిల్లి బోస్‌లు రాజకీయ శత్రువులని.. ఇప్పుడు రాజకీయ అవసరాలు కోసం కలిసిపోయారన్నారు. తోట త్రిమూర్తులు జనసేనలోకి రావటం లేదని స్పష్టం చేశారు. ద్రాక్షారామలో కాపు కళ్యాణమండపం నిర్మాణం చేపడతామని చెప్పి.. స్థలం కాజేసి రెండేళ్లుగా కళ్యాణమండపం నిర్మించలేదన్నారు. ఏపీని జగన్ పాలన నుంచి విముక్తి చేయాలన్నారు. గంజాయి పండించే వైసీపీ నేతలు లాభాల్లో ఉన్నారన్నారు. మూడు వేల మంది కౌలు రైతులు చనిపోయారని.. పంట నష్టం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు 920 కోట్లు నష్టపోయారని తెలిపారు. మండపేట నియోజకవర్గంలో నాలుగు ఇసుక రీచ్‌లు నుంచి జగన్ నెలకు రూ.10 కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. క్లాస్ వార్ అంటున్న జగన్ అందరి సంపద దోచుకుంటున్నారన్నారు. ధైర్యం లేని సమాజం చచ్చిపోతుందన్నారు. ద్వారంపూడి, తోట త్రిమూర్తులు మండపేటలో ఒక స్కూల్ మూయించివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో ఉంటే ఒక్కొక్కరిని తొక్కి నారతీసేస్తా' అంటూ జనసేన అధినేత పవన్ హెచ్చరించారు.

# ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం

**భూములు గుంజుకునే దుష్ట ఆలోచన చంద్రబాబుదే**

**జగన్ ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలకు తెలుసు**

**భూమిమీద హక్కుల కోసమే రీ సర్వే చేయించా**

**చంద్రబాబుకు ఓటేస్తే మోసపోవడం ఖాయం**

**పాయకరావు పేట సభలో సిఎం జగన్**



అనకాపల్లి,మే1 (ప్రజా మంటలు):
ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై కూడా చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జగన్ భూములు ఇచ్చేవాడే కానీ.. భూములు తీసుకునే వాడు కాదు. భూములపై సర్వహక్కులు కల్పించడమే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్.. భూములపై సమగ్ర సర్వే చేయించి.. వారికే హక్కులు కల్పిస్తున్నామని సీఎం జగన్ అన్నారు.అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, జగన్ ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. అసలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి బాబుకు తెలుసా?. మీ భూముల మీద మీకు సర్వహక్కులూ కల్పించడమే ఈ యాక్ట్ ఉద్దేశ్యం. 100 సంవత్సరాల క్రితం బ్రిటిషర్లు ఉన్నప్పుడు సర్వే జరిగింది. ఆ తర్వాత సర్వే జరగలేదు. గ్రామ సచివాలయాల్లో 15 వేల సర్వేయర్లను పెట్టించి ఇలా సర్వే గతంలో ఎవ్వరూ చేయించలేదు. ఆ సర్వే లేక భూములన్నీ సబ్ డివిజన్ జరక్క, భూముల కొలతలు సరిగ్గా లేక అమ్ముకోడానికి కొనుక్కోడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోర్టుల చుట్టూ, రెవెన్యూ అధికారుల చుట్టు తిరుగుతూ, డబ్బులు ఇచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి మార్చాలి అని ప్రతి ఒక్కరి భూమి మీద సంపూర్ణ హక్కు ఇవ్వాలని ప్రతి గ్రామంలో రీ సర్వే చేయించాం' అని సీఎం వివరించారు. వాళ్ల భూముల మీద సర్వ హక్కులూ వాళ్లకి ఇవ్వడానికి బౌండరీస్ నాటించి, రికార్డులన్నీ అప్డేట్ చేసి ఆ పత్రాలన్నీ రిజిస్ట్రేషన్ చేసి మళ్లీ రైతులకు ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. ఇంత గొప్ప కార్యక్రమానికి చేతనైతే మద్దతు పలకాలి కానీ దాని మీద కూడా దుష్ప్రచారాలు జరుగుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు, బాబు మోసాలకు మధ్య జరిగే యుద్ధం ఇది. మే 13న కురుక్షేత్ర యుద్ధం జరగబోతుంది, విలువలకు, విశ్వసనీయతకు ఓటేయడానికి మీరంతా సిద్ధమేనా?. చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ మోసపోవడమే. ఎన్నికల్లో మీరు వేసే ఓటే పేదల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. 59 నెలల్లో విప్లవాత్మక పాలన చేయడంతో చంద్రబాబుకు మన మీద పిచ్చి కోపం వస్తోంది. మీ జగన్ మంచి చేశాడని చంద్రబాబుకు కోపమొస్తుందని సీఎం జగన్ ధ్వజమెత్తారు. అవ్వాతాతలకు ఇంటివద్దే పెన్షన్ ఇవ్వడం విప్లవం అవునా?కాదా?. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం విప్లవాత్మక మార్పు. ఉన్నత చదువుల కోసం విద్యాదీవెన, వసతి దీవెన.. పిల్లలను బడులకు పంపే తల్లులకు అమ్మఒడి పథకం.. అక్కా చె÷-లలెమ్మల కోసం ఆసరా, చేయూత, సున్నావడ్డీ.. 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్కా చె÷-లలెమ్మల పేరుపై రిజిస్ట్రేషన్.. మహిళల రక్షణ కోసం దిశా యాప్ తీసుకొచ్చాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. రైతన్నకు తోడుగా పెట్టుబడి సాయం విప్లవాత్మక మార్పు. పగటిపూటే 9 గంటల పాటు ఉచిత విద్యుత్ విప్లవాత్మక మార్పు. సకాలంలోనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ విలేజ్ క్లినిక్ విప్లవాత్మక మార్పు. ఫ్యామిలీ డాక్టర్ విప్లవాత్మక మార్పు. పేషెంట్ విశ్రాంతి సమయంలో ఆర్థిక సాయం విప్లవాత్మక సాయం. గ్రామ స్వరాజ్యానికి అర్థం చెప్తూ గ్రామ, వార్డు సచివాలయాలు. వాలంటీర్ వ్యవస్థతో పౌర సేవలందిస్తున్నాం' అని సీఎం చెప్పారు. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేయడం ఓ విప్లవం. అబద్ధాలు, మోసాలకు చంద్రబాబు రెక్కలు కడుతున్నాడు. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా?. పేదల పక్షాన మీ బిడ్డ జగన్ నిలబడ్డాడు. చంద్రబాబు పక్షాన దత్తపుత్రుడు, ఎల్లో మీడియా, కుట్రలు.. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలతో పెన్షన్‌ను అడ్డుకున్నాడు. 14 ఏళ్లలో బాబు ఏనాడూ అవ్వాతాతలను పట్టించుకోలేదని అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు. మీ ఓటు.. ఐదేళ్ల భవిష్యత్..వంచనతో బాబు.. మంచితో జగన్ ఎన్నికలకు వెళ్తున్నాం. జగన్‌కు ఓటేస్తే.. సంక్షేమ పథకాలు కొనసాగింపు..బాబుకు ఓటేస్తే.. పథకాలు ముగింపే.బాబును నమ్మడమంటే కొండ చిలువ నోట్లో తల పెట్టడమే. చంద్రబాబు వంచన చేస్తే.. మీ జగన్ మంచి చేశాడు' అని సీఎం పేర్కొన్నారు.ఏపీలో వైసీపీహయాంలో విప్లవాత్మక పాలన కొనసాగించామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువచ్చామని, నాడు నేడు విద్యా కానుక, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం, పిల్లల చేతిలో ట్యాబ్‌లు, తరగతి గదిలో డిజిటల్ బోధన, ఫీజు రియింబర్స్‌మెంట్, 93 శాతం విద్యా దివేన విద్యావసతి కింద సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 25 లక్షలు పెంచామని తెలిపారు. అమ్మ ఒడి పథకాన్ని గతంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మహిళలకు సున్నా వడ్డీ రుణాలు అందించామని తెలిపారు. రైతన్నకు పెట్టుబడి సాయం, రైతు బరోసా కేంద్రాల ద్వారా చేయూతను అందిస్తున్నామని చెప్పారు. ఎక్కడా వివక్ష లేకుండా నేరుగా బటన్ నొక్కడం ద్వారా నగదును పంపిణీ చేస్తున్నామని, ఇప్పటి వరకు రూ. 2.70 లక్షల కోట్లను అందించామని వివరించారు.చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ మోసపోతామని పేర్కొన్నారు. ప్రజల తరుపున ఒక్కరినే యుద్ధం చేస్తున్నానని తెలిపారు. ల్యాండ్ అండ్ టైటిల్‌యాక్ట్పై చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

### జనసేనకు స్వల్ప ఊరట

# రెండు పార్లమెంట్ స్థానాల్లో గాజుగ్లాస్ తొలగింపు

### హైకోర్టులో అఫిడవిట్ సమర్పించిన ఇసి

అమరావతి,మే1(ప్రజా మంటలు):
జనసేన పార్టీ గుర్తు కేటాయింపులో స్వల్ప ఊరట దక్కింది. ఆ పార్టీకి పూర్తి ఊరట దక్కకున్నా కొంత మేర రిలీఫ్ లభించింది. జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్న రెండు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ అభ్యర్థులు ఎవరికి కూడా గాజు గ్లాస్ గుర్తు కేటాయించబోమని ఎన్నికల సంఘం తెలిపింది. జనసేన గుర్తుపై ఈమేరకు ఈసీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఇప్పటికే ఇచ్చిన ప్రాంతాల్లో రివ్యూ చేస్తామని ఈసీ అఫిడవిట్‌లో పేర్కొంది. మొత్తానికి జనసేనకు కాస్త రిలీఫే కానీ మొత్తానికి అయితే కాదు. ఇది పోటీ చేయని ప్రాంతాల్లో గ్లాస్ గుర్తు కేటాయించడమంటే కూటమికి నష్టం చేకూర్చడమే కనుక మరి దీనిపై ఈసీ ఏం చేస్తుందో చూడాలి. 'జనసేన' గుర్తు... గాజు గ్లాసును ఇతరులకూ కేటాయిస్తే!? ఓట్ల వేటలో మాయోపాయానికి కచ్చితంగా తెరలేపినట్లే అవుతుంది. కూటమి ఓట్లను చీల్చే కుట్ర అమలు చేస్తున్నట్లే అనడంలో సందేహమే లేదు. వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. ఈ క్రమంలో దొంగాట మొదలుపెట్టింది. జనసేన అభ్యర్థులు లేనిచోట... జనసేన గుర్తయిన గాజు గ్లాస్‌ను స్వతంత్రులకు కోరి సాధించుకునేలా కుట్ర పన్ని ఆ పార్టీ పోటీ చేయని స్థానాల్లో కామన్ సింబల్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థులకు గాజుగ్లాస్ గుర్తును ఇచ్చేలా చేసింది. అంటే... జనసేన తరపున బరిలో ఉన్న అభ్యర్థులందరికీ ఇదే గుర్తును.. ఇండిపెండెంట్ అభ్యర్థులకు అదే గుర్తు కేటాయించారు. ఃవాస్తవానికి ఇండిపెండెంట్లకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన కొద్ది సేపటికే గుర్తుల కేటాయింపు జరగాలి. కానీ... సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయినా, రాత్రి పొద్దుపోయేదాకా పలుచోట్ల గుర్తుల కేటాయింపు పక్రియ ముగియలేదు. అంటే... గ్లాసు గుర్తు కోరుకునే వారి కోసమే ఈ కాలయాపన చేశారనే అనుమానాలు తలెత్తాయి. చివరికి నారా లోకేశ్ పోటీ చేస్తున్న మంగళగిరిలోనూ ఒక అభ్యర్థికి గ్లాసు గుర్తు కేటాయించారు. దీంతో జనసేన అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు.

# కూటమి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం ఎన్నికల ప్రచారంలో సుజనా చౌదరి

### తోడుగా ప్రచారంలో పాల్గొన్న వంగవీటి రాధా

విజయవాడ, మే1(ప్రజా మంటలు):






గతంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేశారని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి విమర్శించారు. హామీలు అమలు చేయడం చేతకాని జగన్... కూటమి పార్టీలపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాయ వనరులను పెంచాలన్నా , పేదల ఆర్థిక ప్రగతి పెరగాలన్నా కూటమి అధికారంలోకి రావాలన్నారు. మోదీ, చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలుచేసి చూపుతారని స్పష్ట చేశారు. 2019లో జగన్ ఇచ్చిన హామీలు అమలుపై ఒక్కో హామీపై చర్చకు వారు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఃరాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి దించి.. జగన్ తన ఆదాయాన్ని పెంచుకున్నారని ఆరోపించారు. ముందుచూపు, యువతకు మంచి భవిష్యత్తు అందించే మోదీ, చంద్రబాబులకే దేశంలో, రాష్ట్రంలో ప్రజల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ఎంతో అభివృద్ధి,సేవ చేసిన తనకు పశ్చిమ నియోజకవర్గం ప్రజలు అండగా ఉంటారని.. గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని సుజనా చౌదరి స్పష్టం చేశారు. పశ్చిమ నియోజకవర్గం 39వ డివిజన్‌లో కూటమి పార్టీల బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సుజనాతో కలిసి వంగవీటి రాధాకృష్ణ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో సుజనా చౌదరికి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. కొన్ని ప్రధాన సమస్యలను సుజనాకు సీనియర్ సిటిజన్స్ వివరించారు. పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళికను త్వరలోనే ప్రకటించి అమలు చేస్తామని బీజేపీ అభ్యర్థి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ.. వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసిగి పోయారనేది వాస్తవమన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి పార్టీల కార్యాచరణ ఉంటుందన్నారు. గత పాలకులు ఈ నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించలేదని విమర్శించారు. ఏ ప్రాంతానికి వెళ్లినా సమస్యలు, ప్రజలు ఇబ్బందులు కనిపిస్తున్నా యన్నారు. డివిజన్‌ల వారీగా ప్రత్యేక కార్యాలయాలు పెట్టి నిర్దిష్ట కాలపరిమితితో అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. మోదీ దేశాభివృద్ధి కోసం ఒక మేనిఫెస్టో.. కూటమి తరపున చంద్రబాబు రాష్ట్ర ప్రజల కోసం ఒక మేనిఫెస్టో ప్రకటించారని వివరించారు. తాను పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఒక మేనిఫెస్టో రూపొందించా. 22 డివిజన్ లలో పర్యటించిన నేను అనేక ప్రధాన సమస్యలు గుర్తించాను. వాటిని దృష్టిలో ఉంచుకుని మరో మూడు రోజుల్లో నేను చేసే అభివృద్ధిని మేనిఫెస్టోలో ప్రకటిస్తా. మోదీ , చంద్రబాబులు విజన్ ఉన్న నాయకులు. వారు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తారు. చంద్రబాబు సమక్షంలో ప్రకటించిన కూటమి మేనిఫెస్టో ప్రజల కలలను సాకారం చేసేలా ఉంది. వికలాంగులు కోసం ముందు చూపుతో పెన్షన్ పెంచారు. పేద ప్రజలకు ఆసరాగా నిలిచేలా అనేక అంశాల్లో సబ్సీడీలు ప్రకటించారని తెలిపారు.

# అమలుచేయదగ్గ హామీలతో మేనిఫెస్టో

### అనుమానాలుంటే నివృత్తి చేస్తాం - ఖర్చులు తగ్గించుకుంటే 3వేల కోట్లు ఆదా

### మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి, మే1(ప్రజా మంటలు):



పూర్తిగా అమలు చేయదగ్గ మేనిఫెస్టోనే తాము రూపొందించామని మాజీ ఆర్థికమంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. తమ మేనిఫెస్టో అమలుపై ఎవరికైనా సందేహాలుంటే నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... అనవసరపు ఖర్చులు తగ్గిస్తామని.. ఆదాయాన్ని పెంచుతామన్నారు. అనవసరపు ఖర్చులు తగ్గిచడం ద్వారా సుమారు రూ. 2-3 వేల కోట్లను ఆదా చేయవచ్చని చెప్పుకొచ్చారు. పన్నులు వేయకుండా.. వ్యవస్థలను స్ట్రీమ్ లైన్ చేయడం ద్వారా ఆదాయం పెంచుతామన్నారు. నాన్ ట్యాక్స్, ఓన్ ట్యాక్స్ రెవెన్యూలు పెరిగేలా ఫోకస్ పెడతామన్నారు. తాము ఎన్డీఏలో భాగస్వాములుగా ఉన్నాం కాబట్టి.. గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులు ఎక్కువగా వచ్చేలా ప్లాన్ చేసుకుంటామని తెలిపారు. డివల్యూషన్ ఫండ్స్ షేర్ను 50 శాతం చేయాలనే డిమాండ్ పెట్టి కేంద్రాన్ని ఒప్పించే ప్రయత్నం చేస్తామన్నారు. ఐటీ, టూరిజం రంగాలను ప్రోత్సహించడం ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వం ఐటీ, టూరిజం రంగాలను నాశనం చేసిందని విమర్శించారు. వైద్యారోగ్యానికి ఈ ప్రభుత్వం ఒక్క శాతం కూడా ఖర్చు పెట్టలేదన్నారు. పేదవాడికి కార్పోరేట్ ఆస్పత్రుల్లో సేవలు అందడం లేదని.. ఆరోగ్య శ్రీ బిల్లులు ఇవ్వలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ అమల్లోకి రానుందన్నారు. ఈ ప్రభుత్వం అప్పుల కోసం పాకులాడిందని.. తాము ఆదాయం పెంచడంపై దృష్టి సారిస్తామని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

## 12సీట్లు గెల్చుకుని కేంద్రంలో నిలుస్తాం - దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





మెదక్,మే1 (ప్రజా మంటలు): రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రె లు పంపిణీ చేశారన్నారు. అన్ని వర్గల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించారని వివరించారు. తాను ఎంపూఇగా కష్టపడి గత నాలుగేళ్లలో అనేక కార్యక్రమాలు చేశానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్దిని అడు కుంటున్న కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ప్రజలను మోసం చేసి గెలిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2009 ఎన్నికల్లో తండాలను గ్రామ పంచాయతీ లుగా చేస్తామని ప్రకటించి ఎందుకు చేయ లేదన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హామీ ఇవ్వ కున్నా గిరిజన తండాలను గ్రామా పంచాయతీ లుగా ఏర్పాటు చేశారన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి బంగారు తెలంగాణ సాధన కోసం కృషి చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు 12 సీట్లు రావడం ఖాయమన్నారు. గోదావరి నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ లో నింపి అక్కడి నుంచి సింగూర్ ప్రాజెక్టులో తరలించి జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ రైతులకు సాగునీరు అందించే ప్రణాళిక ఉందన్నారు.

# సికింద్రాబాద్‌లో బంపర్ మెజార్టీ



**కాంగ్రెస్ గ్యారెంటీలే గెలిపిస్తాయి**

**బిఆర్ఎస్‌లో స్వేచ్ఛను కోల్పోయా**

**అంజన్‌కుమార్‌తో కలిసి ప్రచారంలో దానం**

హైదరాబాద్, మే1 (ప్రజా మంటలు): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై నమ్మకంతో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సికింద్రాబాద్‌లో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తన గెలుపునకు దోహదపడతాయని అన్నారు. దానం బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా బాకారం బొమ్మలగుడిలో పూజలు చేసి జీపుయాత్ర చేస్తూ పలు బస్తీల్లో ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. రిసాలగడ్డ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్‌ల మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలు, హక్కుల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు దానంకు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ప్రచారంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరవింద్‌కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్. కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ జుహేర్ హుస్సేన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిలు కె. గౌరీశంకర్, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం సనత్‌నగర్ డివిజన్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమని, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మతతత్వ బీజేపీ, అవినీతి బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హయాంలో పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, నిరుద్యోగం గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగిందన్నారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్న బీజేపీ రైతు చట్టాలు తీసుకువచ్చి వారిని మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, డాక్టర్ రవీందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నరేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బీఆర్ఎస్‌లో ఉండగా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయాననిదానం నాగేందర్ అన్నారు. ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు ఆధ్వర్యంలో పలు బస్తీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, దీపా, గోపాల్‌నాయక్‌తో పాటు సుమారు మూడు వందల మంది దానం సమక్షంలో బుధవారం కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో ఉండగా స్వేచ్ఛ కోల్పోయినట్టు చెప్పారు. ఏడున్నర సంవత్సరాల వ్యవధిలో కేసీఆర్‌ను కలిసింది ఐదుసార్లు మాత్రమేనని, కేటీఆర్‌ను కలిసింది కూడా తక్కువేనని తెలిపారు. కార్యకర్తలకు పార్టీ పదవులు కూడా ఇప్పించలేని పరిస్థితులు ఎదుర్కొన్నట్టు వివరించారు. కాంగ్రెస్?లో చేరిన తర్వాత స్వేచ్ఛ లభించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చారని, కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకే తాను పార్టీలో చేరినట్టు చెప్పారు. ఢిల్లీలో సోనియాగాంధీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందడంతో ఎంపీగా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. కష్టపడే వారికి గుర్తింపు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావుకు కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ పదవి ఇప్పించనున్నట్టు ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎక్కడకు వెళ్లినా తనకు ఆదరణ లభిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తానని దానం ధీమా వ్యక్తం చేశారు.

# కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## అభ్యర్థుల ప్రచారంపై నిఘా: కలెక్టర్

జగిత్యాల,మే1(ప్రజా మంటలు): రాబోయే పార్లమెంట్ ఎన్నికలను జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నామనీ, ప్రవర్తనా నియామవళి కోసం బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటు ఫ్లయింగ్ స్కాడ్, వీడి యో వ్యూయింగ్ టీంలు ఉంటాయని, ఇవన్నీ జిల్లా స్థాయిలో కూడా ఉంటాయన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దన్నారు. జిల్లాలో అసెంబ్లీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామనీ, అదే స్ఫూర్తితో లోక్‌సభ ఎన్నికలను సైతం ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. జిల్లాలో 18మండలాలు మూడు లోక్‌సభ స్థానాల పరిధిలో ఉన్నాయన్నారు. నిజామాబాద్ పరిధిలో 9, పెద్దపల్లి 5, కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాలు ఉన్నాయన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో సభలకు, సమావేశాలకు అనుమతులు ఇక్కడే ఇచ్చామనీ, కానీ ఇప్పుడు నిజామాబాద్, పెద్దపెల్లి, కరీంనగర్ జిల్లాల్లోనే అనుమతులు ఇస్తారని తెలిపారు. అనుమతులు ఆన్‌లైన్‌లోనే ఉంటాయనీ, వాటికి కావాల్సిన సమాచారం కలెక్టరేట్‌లో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఓటింగ్ సమయం నాటికి 48 గంటల వరకు ప్రచారం చేసుకునే వీలు ఉంటుందని, ఆ సమయం దాటిన తర్వాత ప్రచారం చేయరాదన్నారు. ఎన్నికల్లో ఓటర్లను తరలించడానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకోరాదనీ, ప్రైవేటు ఆస్తులపై ప్రచారం చేయరాదని, ఒకవేళ చేసిన అ ఇంటి యాజమానిపై ఒప్పంద పత్రం తీసుకోవాలన్నారు. ప్రచారానికి సంబంధించి పాంప్లెట్స్, పోస్టర్లపైన ప్రింటింగ్ ప్రెస్ పేరు, అడ్రస్, ఫోన్ నంబర్‌తో పాటు, వాటిని ఎవరూ అచ్చు వేయించారో వారి పేరు కూడా ఉండాలన్నారు. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను అందరు పాటించాలన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు కుల, మతాల పరంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదన్నారు. విమర్శలనేవి పథకాలపై మాత్రమే ఉండాలని, వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు చేయరాదన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు తీయడానికి ప్రత్యేకంగా పోలీసులచే అనుమతి తీసుకోవాలన్నారు. ర్యాలీలు ఒకే రహదారి గుండా కావాలని ఇద్దరు, ముగ్గురు దరఖాస్తు చేసుకుంటే అటువంటి వాటికి ప్రత్యేక సమయాలను కేటాయించి, వారికి అనుమతి ఇస్తారన్నారు. ప్రచారం చేసే సమయం లో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రచారం చేయరాదనీ, ఒక వేళ చేసిన అభ్యర్థులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో డైరీలు, క్యాలెండర్లు, దేవుడి చిత్రపటాలతో ప్రచారం చేయిస్తే నేరం కింద పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన హోర్డింగ్స్ వంటి వాటిని స్థానిక సంస్థల నుంచి అనుమతి తీసుకుని పెట్టుకోవాలన్నారు. వివిధ దినపత్రికలు, చానళ్లలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రకటనలు ఇవ్వరాదన్నారు. అలాగే సామాజిక మాధ్యమాల్లో కూడా ప్రచారం చేయరాదన్నారు. ప్రచారాలకు సంబంధించి పెయిడ్ ఆర్టికల్‌ను పరిశీలిస్తున్నామని అన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలుస్తాం

## బిజెపికి పెరుగుతున్న ప్రజామద్దతు - కాచిగూడ ప్రచారంలో కిషన్ రెడ్డి



హైదరాబాద్, మే1 (ప్రజా మంటలు): రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజారిటీ సీట్లు గెలిచేది బీజేపీనే అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి ప్రజా మద్దతు రోజురోజుకీ పెరుగుతోందన్నారు. సికింద్రాబాద్ నుంచి పోటీ చేస్తున్న ఆయన.. బుధవారంనాడు కాచిగూడలో గల్లీగల్లీ తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో రేవంత్, కేసీఆర్ తొండాట ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. చీప్ ట్రిక్స్‌తో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్ మాటలను ఇప్పుడు తెలంగాణ ప్రజలు నమ్మడం లేదన్నారు. దేశానికి సంబంధించిన ఈ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు పట్టించుకోరన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, మోదీకే ఓటు వేస్తామని రాష్ట్రంలోని చాలా గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని అన్నారు. సెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. మోసపూరితమైన ఆరు గ్యారెంటీల కాంగ్రెస్ బండారాన్ని ప్రజలు గమనించారని, ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజల వద్దకు వెళు ్తన్న నాయకులను నిలదీస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలపై అడిగితే తాను మాట్లాడలేనని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. దొంగ వీడియోలతో బీజేపీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని, ఓడిపోతామని భయంతో కాంగ్రెస్ ఈ విధంగా నీచానికి దిగజారిందని మండిపడ్డారు. దళిత, గిరిజన, బీసీలతోపాటు అగ్రవర్ణాల పేదల గురించి ఎలాంటి అవాకులు చెవాకులు పేలినా సహించేది లేదని హెచ్చరించారు.

# వరంగల్ కాంగ్రెస్‌లో రచ్చ

## ఎంపి అభ్యర్థి కావ్య ముందే వాగ్వాదం

వరంగల్,మే1 (ప్రజా మంటలు): కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తుల పర్వం కొనసాగుతూనే ఉంది. అసలే వర్గపోరుతో కొట్లాడుకునే కాంగ్రెస్ పార్టీలో చేరికలు మరో తలనొప్పిగా మారాయి. ఇతర పార్టీల నుంచి కొత్తగా కాంగ్రెస్‌లో చేరుతుండటంతో ఆ పార్టీ క్యాడర్‌లో అస్పంతృప్తికి కారణమవుతున్నాయి. తాజాగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలసమావేశంలో రసాభాస చోటు చేసుకుంది. మంత్రి కొండా సురేఖ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వరంగల్ సిటీలోని మినిస్టర్ కొండా సురేఖ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ముఖ్య కార్యకర్తల సమావేశానికి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య హాజరయ్యారు. కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలకు, పాత కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. కొత్తగా కాంగ్రెస్‌లో జాయిన్ అయిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ పాత కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ముందే అభ్యర్థులు కొట్టుకున్నారు. ఎంత చెప్పిన వినకపోవడంతో కార్యాలయం నుంచి కావ్య వెళ్లిపోయారు. మంత్రి కార్యాలయం రసభాసగా మారింది. వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ముందే కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టుకున్నారు. కొత్తగా కాంగ్రెస్‌లోకి వచ్చిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ మొదలైన గొడవ.. చిలికి చిలికి గాలివానలా మొదలయింది. కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలు, పాత కార్యకర్తలుగా రెండు వర్గాలుగా విడిపోయి పరస్పరం కొట్టుకున్నారు. గొడవ ఎంతకు సద్దుమణగకపోవడంతో కడియం కావ్య మధ్యలోనే వెళ్లిపోవాల్సి వచ్చింది.

# సంక్షేమ కార్యక్రమాలకు డబ్బులు ఏవీ

**మద్యం ఆదాయంమే సర్కార్‌కు ఆధారం**

**అలవిగాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్**

**మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల విమర్శలు**



హైదరాబాద్, మే1 (ప్రజా మంటలు): రాష్ట్ర ప్రభుత్వం వద్ద అప్పులే తప్ప.. సంక్షేమ పథకాల కోసం నిధులు లేవని, లంకెబిందెలు ఉన్నాయని వస్తే.. ఖాళీ ఖజానా కనిపిస్తోందని రేవంత్‌రెడ్డి ఎన్నో మీటింగుల్లో గోడు వెళ్లబోసుకున్నది నిజం కాదా అని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించి వారి ఓట్లను దండుకున్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిపోయిందని ఆరోపించారు. మద్యం నుంచి వచ్చే ఆదాయం తప్పా రాష్ట్ర ప్రభుత్వానికి మరో ఆదాయం మార్గం లేదన్నారు. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన హామీలను నెరవేర్చలేదని అర్థమవుతోందన్నారు. బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హస్మత్‌పేట్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సంఘాల నాయకులు, కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తనకు తెలుసని, తనను ఎంపీగా గెలిపిస్తే సమస్యలను నేరుగా మోదీకి విశదీకరించే చనువు తనకు ఉందన్నారు. దేశ ప్రజల విశ్వాసం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే బీజేపీకి మరోసారి అధికారం అందించేలా ప్రజలు సహకరించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఈటల మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని, గడిచిన నాలుగు నెలల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా ఏ హామీనీ నెరవేర్చలేకపోయారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛను ఇవ్వలేకపోయారని ఈటల పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారన్నారు. అంతకు ముందు ఎల్బీ నగర్‌లో కార్యక్రమాలు పూర్తి చేసుకుని మెట్రోరైల్లో కేపీహెచ్‌బీ వరకూ ప్రయాణించారు. కార్యక్రమంలో నియోజకవ్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కన్వీనర్ శ్రీకర్‌రావు, కార్పొరేటర్ మహేందర్, నాయకులు యంజాల పద్మయ్య, వడ్డేపల్లి రాజేశ్వర రావు, ప్రితంరెడ్డి, సందీప్ మిశ్రా, సురేందర్‌రెడ్డి, షాజహాన్, విశ్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# బిజెపి గోబెల్స్ ప్రచారం: అప్రమత్తంగా ఉండాలన్న హరీష్ రావు







సిద్దిపేట, మే1 (ప్రజా మంటలు): బీఆఆర్ఎస్ పార్టీపై బీజేపీనేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రా మిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. గతంలో దుబ్బాక నుంచి ఫేక్ వీడియోలు చేసి ప్రజలపై వదిలిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ చేసే అబద్దాలు, గ్లోబల్ వీడియోలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీజేపీ అభ్యర్థిపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం. రేపు పోలీసులు స్టేషన్‌లో కేసు పెడతామని స్పష్టం చేశారు. వెంకట్రామిరెడ్డికి జనంఅడుగు అడుగునా నీరాజనం పలుకుతున్నారు. కేసీఆర్ కోరిక మేరకు వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్నారు. వెంకట్రా మిరెడ్డి మచ్చలేని మనిషి, తెల్ల పేపరు లాంటి వ్యక్తి అని కొనియాడారు. అందరు ఆస్తులు సంపాదించు కోవాలనుకుంటే అతను ఆస్తి పంచి పెడుతమంటున్నాడని పేర్కొన్నారు. అందరిలాగా డబ్బుకు విలువ ఇవ్వకుండా కేవలం ప్రజలకు సేవ చేయడానికి వచ్చారన్నారు. ఇలాంటి మంచి మనసున్న మారాజును భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. గతంలోనూ దుబ్బాక నుంచి నకిలీ వీడియోలు చేసి వదిలారని, బిజెపి అబద్దాలు విని, వీడియోలు చూసి ప్రజలు మోసపోవద్దని సూచించారు. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికలప్పుడు రఘునందన్ రావు అబద్దాలు చెప్పి గెలిచారని దుయ్యబట్టారు. రఘునందన్ రావు తప్పుడు మాటలు మానుకోవాలని చురకలంటించారు. మెదక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి హరీష్ రావు ప్రచారం నిర్వహించారు. సిద్దిపేటలోని కోమటి చెరువు సమీపంలో ఉన్న పార్క్ వాకింగ్ వచ్చిన వారితో హరీష్ ముచ్చటించారు. వాకింగ్ అనేది ఆరోగ్యకరమైన అలవాటు అని, వాకింగ్ తో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ఆయన వివరించారు. ప్రజలకు సేవ చేసేందుకు వెంకట్రామిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com